ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
ఆదివారం 21, మే 2023 16 పేజీలు



## నేడు ఖమ్మంలో పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం

హాజరుకానున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం

2లో..



నకిలీ విత్తనాల కట్టడికి పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో

# ప్రత్యేక టాస్క్ ఫోర్స్

ఖమ్మం, ప్రభాతవార్త :

జిల్లాలో నకిలీ విత్తనాల కట్టడికి జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ తెలిపారు. నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపేలా రాష్ట్ర ప్రభుత్వం పలు మార్గ దర్శకాలను విడుదల చేసిన నేపథ్యంలో శని వారం పోలీసు, వ్యవసాయ అధికారులతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్ పోస్టులలో విస్తృత తనిఖీలు మండల, డివిజన్ స్థాయిలో కూడా టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటాయని తెలిపారు. అలాగే పాత నేరస్థులపైనా నిఘా పెట్టామని,

- ప్రతీ మండల, డివిజన్ స్థాయిలో టీమ్‌ల ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ
- పట్టుబడితే పీడీ యాక్ట్ ప్రయోగం
- జిల్లా సరిహద్దులో చెక్ పోస్టులలో అప్రమత్తం
- వ్యవసాయ, పోలీస్‌శాఖ అధికారులతో జరిగిన సమన్వయం సమావేశంలో పోలీస్ కమిషనర్

వివరాలు 2లో..



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై..

# దృష్టి

2లో...

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. 2022-23 విద్యా సంవత్సరంలో పలు కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేసింది. రెండు జతల యూనిఫామ్‌ను పంపిణీ చేసింది. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి స్నాక్స్ అందజేసింది. మన ఊరు - మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి మొదటి విడతలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించింది. పాఠశాలలను అభివృద్ధి పరిచే దిశగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో 2023-24 విద్యా సంవత్సరంలో కూడా మరికొన్ని పథకాలు ప్రవేశపెట్టి పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

- విద్యార్థులకు ఉచితంగా నోట్, వర్క్‌బుక్స్
- బ్రేక్‌ఫాస్ట్‌గా రాగిజావ
- 9వ తరగతిలో ఆంగ్ల మాధ్యమం
- 2023-24 విద్యా సంవత్సరం నుండి ప్రారంభం

## వరిమళ్ళల్లో చెలరేగిన మంటలు

-భయభ్రాంతులకు గురైన చుట్టుపక్కల ప్రజలు



8లో...



ఆందోళన చేస్తున్న రైతులు

# నష్టపరిహారం అందించాలి

-సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్వాసిత రైతాంగం రాస్తారోకో

16లో..

## గాలి దుమారానికి ఇళ్ళు ధ్వంసం



నిరాశ్రయులైన ఆదివాసీ కుటుంబాలు



8లో...

# నకిలీ విత్తనాల కట్టడికి పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్

(మొదటి పేజీ తరువాయి..)

కొందరు దళారులు అత్యాశతో అమాయక రైతులను ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు విక్రయిస్తుంటారని, రైతులు తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకొని మోసపోతుంటారన్నారు. అయితే నకిలీ విత్తనాలతో ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాక అప్పుల పాలవుతుంటారని, ఇలాంటి దళారులను కట్టడి చేయడానికి ప్రయత్నం తీవ్రంగా పరిగణించి చర్యలు చేపట్టిన క్రమంలో పోలీస్, వ్యవసాయ శాఖలు సమన్వయంతో మండల, డివిజన్ స్థాయితో పాటు జిల్లాలో తనిఖీలు విస్తృతంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎక్కువగా మండల కేంద్రంతో పాటు గ్రామీన స్థాయిలో రవాణా జరిగేందుకు వీలుండడంతో అక్కడే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, గతంలో నకిలీ విత్తన నేరాలకు పాల్పడిన వ్యక్తులపై నిఘా ఉండడంతో పాటు వారిని బైండోవర్ కూడా చేయాలని అన్నారు. మళ్లీ కొత్తగా కేసులు నమోదైతే పీడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గడువు ముగిసిన విత్తనాలను, లైసెన్స్ లేకుండా విక్రయించే వాటిని ఒక ప్రాంతంలో లైసెన్న కలిగి ఉండి వేరేచోట విక్రయాలు జరిపి వారిపైనా దృష్టి పెట్టాలని అన్నారు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ నిర్వహణ వంటి చిన్న చిన్న లోపాల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా మద్యం అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో నిఘా పెంచామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ రవాణా జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి సీసీ కెమెరాలు, మొబైల్ చెక్ పోస్టులు, ఇన్‌ఫార్మర్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా అక్రమ రవాణాను అడ్డుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసిపి లా అండ్ ఆర్డర్ సుభాష్‌చంద్ర బోస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి, ఏసీపీలు గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, ప్రసన్న కుమార్, వెంకటస్వామి, వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు కిషోర్‌బాబు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం నేడు సాయంత్రం ఐదు గంటల నుంచి వైరా రోడ్‌లోని ఎస్ఆర్ గార్డెన్స్ వెనుకాల గల ఖాళీ ప్రదేశంలో ప్రారంభం కానున్నట్లు పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనానికి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# చిన్నారి కంటి నుండి ప్లాస్టిక్, బియ్యపుగింజలు ప్రత్యక్షం

## మూడు నెలల క్రితం కంటి నుండి దూది రావడం..

## ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి కాపాడాలని తల్లిదండ్రుల వేడ్కోలు





**గార్ల, మే20 ప్రభాతవార్త:**
కంటికి సంబందించి కంటి నుండి నీరుకారడం, కండ్లకలక, కంటిమంటలు, కండ్లువచ్చి ఎర్రబడి బూజులు కారడం సహజంగా ప్రాణం ఉన్న ప్రతిజీవికి జరుగుతుండటం సహజం అందరికి జరుగుతుండటం, చూస్తు, వింటు ఉంటాము. కాని జ్ఞానేంద్రియాల్లో అతిసున్నితమైన కంటి నుండి మనకు బయట కనిపించే దూది, బియ్యంపు గింజలు, ప్లాస్టిక్‌వ్యర్థం, చీపురు పుల్లలు రావడాన్ని చూడటం, వినడం ఒకవింతలా ఉంది కదూ.. ఇదివింత కాదు నిజంగా జరిగిన సంఘటన అది ఎక్కడో కాదు మహబూబాబాద్ జిల్లా గార్లమండలం పెద్దకిష్టాపురం గ్రామంలో ఆరేళ్ళ చిన్నారి కంటి నుండి రావడం సంచళనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే...మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామపంచాయితీకి చెందిన భూక్య దశ్రు దివ్య దంపతుల చిన్నపాప సౌజన్యబాయ్ చిన్నతనం మండల పరిధి పెద్దకిష్టాపురం గ్రామంలోని అమ్మమ్మ తాతయ్యల వద్ద పెరుగుతు ఇక్కడే ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదుతుంది. పుట్టినప్పటి నుండి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని గత మూడు నెలల క్రితం ఒకరోజు కన్ను నొప్పిగా ఉందని చెప్పగా కన్ను చూడగా దూది బయటకువచ్చిందని, ఇదిఎక్కడి వింత రోగమని భయాందోళనలకు గురై వెంటనే ఖమ్మంలోని ఒప్రవేటు కంటిఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స అందించగా తగ్గిపోయిందని తల్లిదండ్రులు తెలిపారు. మరి కొన్ని రోజులు తర్వాత అదేవిధంగా కంటి నుండి పేపర్‌ముక్కలు, వెంట్రుకలు, చేతివేలు గోర్లు రావడం జరిగిందని, తిరిగి శనివారం పాపకంటి నుండి బియ్యపుగింజ, ప్లాస్టిక్, చీపురుపుల్లలు, బయట పడుతుందటం ఆందోళనకు గురైనట్లు తెలిపారు. ఈవిషయం గ్రామం మొత్తం వ్యాపించడంతో గ్రామస్తులు తండోపతండాలుగా తరలినారు. రోజు కూలీనాలీ చేసుకుంటు బ్రతికే పేదకుటుంబమని, ఈవింత రోగానికి మెరుగైన వైద్యం అందించి చిన్నారి ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు, బంధువులు కోరుతున్నారు.

# కాళేశ్వరాలయాన్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి



**కాటారం, మే 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని శనివారం కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి పరశోత్తం రుపాల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహచరులతో కాళేశ్వరం చేరుకున్న మంత్రికి పోలీసులు ప్రోటోకాల్ వందన స్వీకారం చేశారు. ఆలయం ప్రధాన గోపురం వద్దకు రాగానే ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభ స్వాడతం పలికి గర్భాలయంలోకి ఆహ్వానించారు. నందికి, ధ్వజ స్థంబానికి ప్రణామం చేశారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. కళ్యాణ మండపం వద్ద కేంద్ర మంత్రికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా ధర్మకర్తలు శాలువతో సత్కరించారు. వారివ వెంట బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, బిజేపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గాలివాన బీభత్సం అతలాకుతలం అయిన నల్లబెల్లి మండలం

## ప్రధాన రహదారిపై కూలిన భారీ వృక్షాలు

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

## విద్యుత్ అంతరాయం

## పదుల సంఖ్యలో కొట్టుకుపోయినఇంటి పైకప్పులు

**నల్లబెల్లి, మే 20, ప్రభాతవార్త**

శనివారం సాయంత్రం నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో భారీ గాడుపు దుమారం అకాల వర్షంతో ప్రజలంతా అతలాకుతలం అయ్యారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు కూలగా విద్యుత్ స్థంబాలు ఒరిగి విద్యుత్ అంతరాయం కలిగింది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రేకుల ఇండ్లు పూర్తిగా దెబ్బతినడంతో పాటు గాడుపు దుమారానికి పైకప్పు లేచి చాలా దూరం వెళ్లి పడ్డాయి. దీంతో బాదితులు నిరాశ్రయులయ్యారు. మండల కేంద్రంలో భారీగా వీచిన గాడుపు దుమారానికి ప్రధాన రహదారిపై జన సంచారం ఉన్న ప్రాంతాల్లో రెండు చోట్ల భారీ వృక్షలు కూలడంతో ఆ సమయంలో జనం రోడ్ల మీద లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. చాలా చోట్ల ఆరబోసిన వరి ధాన్యం, మొక్కజొన్న పూర్తిగా తడిచి ముద్దయ్యాయి. మరికొన్ని చోట్ల కోతకు సిద్దంగా ఉన్న వరి చేళ్లలో వర్షపు నీరు చేరుకొని వడ్లన్ని రాలిపోయాయి. ఇటు ఇండ్లు దెబ్బతిన్న బాదితుల ఆక్రందన అటు అన్నదాతల కష్టాలు పలువురిని కంటతడిని పెట్టించాయి. గత 40 సంవత్సరాలలో ఇలాంటి ప్రకృతి వైపరిత్యం రావడం ఇదే మొదటి సారని ప్రకృతి కన్నెరతో మండల ప్రజలు అతలాకుతలం అవ్వడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.





# ముద్దునూరు గ్రామాన్ని సందర్శించిన నిట్ ఉత్తరఖాండ్ విద్యార్థులు



**దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు విధానంను మండలంలోని ముద్దునూరుగ్రామంలో శనివారం నిట్ ఉత్తరఖాండ్ విద్యార్థులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో రైతుల మిర్చి పంటలు వరి ధాన్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అజిత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మిర్చికల్లాలు, మిషన్ భగీరథ సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్‌యార్డు, స్మశానవాటిక గ్రామాల్లో అభివృద్ధి సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం పంటల వివరాలను ఉత్తరఖాండ్ విద్యార్థుల బృందం తెలుసుకున్నారు. వ్యవసాయ సాగు పద్దతుల విధానం రైతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తెలంగాణ అభివృద్ధి సాంస్కృతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు కోట్ల వ్యయంతో విత్తనాలు పంపండి



పెనుబల్లి, మే 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంతో ఉపయోగపడే విధంగా 60 విధంగా విత్తనాలు పంపిణీ చేయటం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. మండల పరిధిలోని పాత కారాయిగూడెం సొసైటీలో విత్తనాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం ఎన్నో పథకాలు రూపొందిస్తున్నారని, తెలంగాణను చూసి ఇతర రాష్ట్రాల రైతులు తెలంగాణ ప్రభుత్వ పథకాలు కావాలని అడుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, పాత కారాయిగూడెం సొసైటి చైర్మన్ చింతన సత్యనారాయణ, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, నరుకుళ్ళ సత్యవతి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకటరావు, లక్కినేని వినీల్, చెక్కిలాల లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్నాటి వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైటర్ హెడ్ కానిస్టేబుల్ మృతి



పెనుబల్లి, మే 20, ప్రభాతవార్త

గుండెపోటుతో రైటర్ హెడ్ కానిస్టేబుల్ మృతిచెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. వియం. బంజర్ పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న రైటర్ హెడ్ కానిస్టేబ్ జానపాటి వెంకటేశ్వరరావు (56) శనివారం విధులు నిర్వర్తిస్తుండగా ఆకస్మాత్తుగా గుండెపోటు రాగా పోలీస్ సిబ్బంది హటాహుటీన పెనుబల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సిఐ హనూక్, ఎస్సై సూరజ్‌లు ఆసుపత్రికి వెళ్ళి డాక్టర్‌తో సంప్రదింపులు జరపగా వెంకటేశ్వరరావు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణ కలిగిన రైటర్‌గా తమ విధులను నిర్వహించటంలో జానపాటి వెంకటేశ్వరరావు ఇప్పటి వరకు పనిచేసిన ఎస్సైలు, సిఐలు పలువురు అభినందించే వారు. మంచి ఉద్యోగిని కోల్పోవడం బాధాకరమైన విషయం అని సిఐ హనూక్, ఎస్సై సూరజ్‌లు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన తమ్మినేని

నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త:



అనాసాగరం గ్రామంకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు బొడ్డు వీరబాబు (60) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు వీరబాబుకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ బండి రమేష్ శనివారం మృతుడు వీరబాబు మృతదేహంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, గ్రామంలో ఇటీవల మృతి చెందిన కోటమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఎడ్ల తిరుపారావు, గ్రామశాఖ కార్యదర్శులు మధుసూదన్‌రావు, బొడ్డు మధు, పాపినేని వెంకటేశ్వరరావు, గడిపూడి వెంకటేశ్వర్లు, పుల్లారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన అక్రమ సంబంధం

అన్నపురెడ్డిపల్లి, మే 20, ప్రభాతవార్త

అక్రమం సంబందం కారణంగా నిండు ప్రాణం బలైన సంఘటన మండలంలో శుక్రవారం రాత్రిజరిగింది. యస్ఐ షాహిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కంపగూడెం గ్రామనికి చెందిన మడివి రమాదేవి (32) కి పెంట్లం గ్రామానికి చెందిన కామేష్‌తో గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వారికి ఇద్దరు సంతానం ఉన్నారని, ఇటీవల పెంట్లం గ్రామానికి చెందిన వెంకటేష్‌తో అక్రమ సంబందం పెట్టుకుందనేఆరోపణతో భార్యను భర్త కామేష్ పుట్టింటివద్ద వదిలేసి వచ్చాడని, భర్త లేని సమయంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి వెంకటేష్‌తో తప్పు కట్టించి, ఆమెను దూషించారని, ఆ అవమానం భరించలేక ఉరి వేసుకుందని, కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్ళగా, చికిత్స పొందుతూ మృతి చెందిందని, శనివారం భర్త కామేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఎస్సైను, కానిస్టేబుళ్ళను అభినందించిన వైరా ఏసిపి



తల్లాడ, మే 20, ప్రభాతవార్త

తప్పిపోయిన కేసును చేధించినందుకు ఎస్సై పి. సురేష్‌ను, కానిస్టేబుళ్ళు సుధాకర్, బాలాజీలను వైరా ఏసిపి ఎంఎ రెహ్మాన్ అభినందించారు. స్థానిక స్టేషన్‌లో వైరా సీఐ టి. సురేష్‌తో కలిసి కేసును చేధించినందుకు ఎస్సైతో పాటు కానిస్టేబుల్ సుధాకర్‌ను అభినందిస్తూ క్యాష్ రివార్డు ఇచ్చి అభినందించారు.

## కుర్నవల్లిలో సొసైటి సీఈఓపై అధికారుల ఆగ్రహం

తల్లాడ, మే 20, ప్రభాతవార్త



కుర్నవల్లి సొసైటి సీఈఓ నర్సింహారెడ్డిపై అధికారులతో పాటు రైతులు అసహనం వ్యక్తం చేశారు. తల్లాడ మండలంలో కుర్నవల్లి, కలకొడిమ గ్రామంలోని సొసైటీల ఆధ్వర్యంలో ధాన్యం కోనుగోలు చేస్తుండగా ఆయా గ్రామాల్లో కాటాలు వేయటంలో జాప్యం జరుగుతుండగా కల్లూరు ఆర్డిఓ సూర్యనారాయణ, డిసిఓ కృష్ణకుమారి, తహశీల్దార్ శ్రీలత, సివిల్ సప్లై డిఎం సొసైటిలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తుండగా కాటాలు ఎందుకువేయటం లేదని సీఈఓను ప్రశ్నించగా హమాలీల కొరత ఉందని చెప్పగా ఒక్కసారే రైతులు అసహనం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు కూడా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసుకుని రైతులకు ఇబ్బంది కలగించకుండా కాటాలు వేయాలని కోరారు. కాగా 10 వేల బస్తాలు కాటాకు సిద్ధంగా ఉండగా మరో 8 వేల క్వింటాళ్ల ధాన్యం కల్లాలు ఉందని కలెక్టర్‌కు అధికారులు నివేదిక అందచేసినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో సివిల్‌హ సప్లయ్ డిటి రామచంద్రరావు, ఆర్ఐ శ్రీనివాసాచారి పాల్గొ న్నారు.

## ముచ్చర్ల పంచాయతీలో పారిశుద్ధ్య పనులు

కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయతీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయతీ కార్యదర్శి బి. రవికుమార్ సారధ్యంలో శనివారం సిబ్బంది పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. పారిశుద్ధ్య ప్రత్యేక వారోత్సవాలలో భాగంగా పశువైద్యశాల, ఆరోగ్య ఉపకేంద్రం, పాఠశాలలు, గ్రామ పురవీధుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆరోగ్య మహాభాగ్యం అన్నారు. పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానం అన్నారు. పారిశుద్ధ్య రంగంలో పంచాయతీని ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పాము కాటుతో బాలుడి మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త:





టేకులపల్లి మండలంలోని కుంటల్ల గ్రామ పంచాయతీలో పాము కాటుకు గురై బాలుడు శుక్రవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కుంటల గ్రామ పంచాయతీలోని రాంచంద్రపురం గ్రామానికి చెందిన చింత సత్యం కుమారుడు చింతా శిషాంత్(9) రోజు మాదిరిగానే అడుకుంటుండగా పాము కాటుకు గురైయ్యాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెండాడని తెలిపారు.

జిల్లా పరిషత్ చైర్మన్ నివాళి: పాముకాటుకు గురైన చింతా శిషాంత్ కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ మోకాళ్ల రమాదేవి పోశాలు, వార్డు సభ్యులు రాంబాబు, నాయకులు ఈది గణేష్, మూడ్ సంజయ్, సతీష్, మధు రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ

నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామంలో శనివారం గొల్లపూడి కృష్ణవేణి అనే మహిళకు చెందిన మెడలోని రెండు తులాల బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి త్రెంపుకుని ఉడాయించినట్లు తెల్సింది. ఈ విషయమై భాదితురాలు కృష్ణవేణి స్దానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## వడదెబ్బతో అస్వస్థతకు గురై వృద్దుని మృతి

మధిర,మే20ప్రభాతవార్త



వేసవి వడగాలలకు అస్వస్థతకు గురై మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన సంపసాల పెద్దగొల్లకృష్ణ(70) అనే వృద్దుడు మృతిచెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండలంలో అధికంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల నేపధ్యంలో పలు గ్రామాలలో మద్యవయస్సు, వృద్దులు పలువురు అస్వస్థతకు గురైనట్లు వైద్యఆరోగ్యశాఖ వెల్లడించింది. ఈక్రమంలోనే మృతుడు శుక్రవారం అస్వస్థతకు గురైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## గుండె పోటుతో బాలిక మృతి

కరకగూడెం,ప్రభాతవార్త:



ఆడుతూ పాడుతూ గడపాల్సిన పసిగుండెకు ఎంత కష్టం వచ్చిందో 13 ఏళ్ల పసి హృదయం ఇక నేను కొట్టుకోను అని ఆగింది. సాయంత్రం వరకు తోటి మిత్రులతో సరదాగా ఆడి పాడిన బాలిక గుండె హఠాత్తుగా ఆగి తిరిగిరాని లోకాలకు వెళ్ళింది. ఏంజరుగుతుందో తెలుసుకునే లోపే ఆ తల్లి దండ్రులకు గుండెపోటు కడుపుకోత మిగిలిచ్చింది. ఈ హృదయ విధారక ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామంలో జరిగింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం మండలం అనంతారం గ్రామనికి చెందిన వెంకటేశ్వర్లు గ్రామీణ వైద్యుడుగా చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒకటే కూతురు నిహారిక (13) శుక్రవారం జ్వరం రావడంతో మణుగూరు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి భద్రాచలం తరిలించారు అక్కడ నిహారికను పరీక్షించిన వైద్యులు పాప గుండెపోటుతో మృతి చెందనట్లు నిర్ధారించారు. చిన్నారి మృతి విషయం తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల వారు తరలించి వచ్చి బాలిక మృతదేశానికి నివాళులు అర్పిస్తున్నారు. ఇంత చిన్నవయస్సులో గుండె పోటుతో మరణించడంతో కుటుంబం శోక సంద్రంలో మునిగింది.




## జల సంరక్షణలో జాతీయ అవార్డు పొందిన జగన్నాథపురంలలో కళాజాత

**ములకలపల్లి, మే 20 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార, పౌరసరఫరాల శాఖ అధికారి శీలం శ్రీనివాస్ పర్యవేక్షణలో సాంస్కృతిక కళాకారులచే కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, సర్పంచ్ భవానీ, కార్యదర్శి ఇబ్రహీంలు హాజరై జగన్నాథపురం ప్రజలకు పలు అంశాలపై కళాకారులతో కళాజాత నిర్వహించారు. కళాకారులు పాటలు, మాటలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్లాస్టిక్ వాడకుండా ఉండాలని, తడి, పొడిచెత్త వేరు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో బయటకు రావద్దని, వచ్చి వడదెబ్బకు లోనుకావద్దని సూచించారు. అనంతరం జగన్నాథపురం గ్రామానికి జల సంరక్షణలో జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల డీపీవో రమాకాంత్, సర్పంచ్ భవానీ, సెక్రటరీ ఇబ్రహీంలను శాలువాలతో సత్కంరించి అభినందదించారు. ఈ కళాజాతలో కళాకారులు కొంపల్లి బాలకృష్ణ(టీం లీడర్), అర్జునరావు, కృపానందం, స్నేహ, మూసా, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అఫ్జల్‌ని పరామర్శించిన జలగం

**లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:**



జర్నలిస్ట్ అఫ్జల్ పఠాన్ తల్లి షరీఫా బుధవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటారావు అఫ్జల్ పఠాన్ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు జలగం ఆత్మీయ సమ్మేళనం

**కొత్తగూడెం ప్రభాతవార్త:**



కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు జలగం వెంకట రావు కొత్తగూడెం నియోజక వర్గ ముఖ్యనేతలతో దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం విందు ఏర్పాటు చేయనన్నైనది. ఈ కార్య క్రమానికి అభిమానులు, నాయకులు తప్పక రాగలరాని జలగం వర్గీయులు కోరారు.

# హోంగార్డు కార్యాలయం నిర్వహణ బాగుంది

**-ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర హోంగార్డు కమాండెంట్ ఐఆర్ఎస్ మూర్తి**

**కొత్తగూడెం క్రైమ్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్ కమాండెంట్, ఐఆర్ఎస్ మూర్తి ఇన్స్పెక్షన్ నిమిత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసినారు. వారికి ముందుగా ఒ.సుధాకర్‌రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్(హోంగార్డ్స్) ఆధ్వర్యంలో జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ ద్వారా పరేడ్ ఏర్పాటు చేసి గౌరవ వందనాన్ని అందించారు. కమాండెంట్ పరేడ్‌ను పరిశీలించి చాలా మంచిగా నిర్వహించారని కొనియాడారు. అందులో భాగంగా కొంతమంది హోంగార్డ్ ఆఫీసర్స్ నీట్ టర్న్ అవుట్‌కి గాను వారికి రివార్డ్స్ ఇచ్చారు. తర్వాత జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్‌ను ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ.. హోంగార్డ్ ఆఫీసర్స్ అందరూ క్రమశిక్షణతో, నిజాయితీతో, నిబద్ధతో ఎటువంటి రిమార్కులు లేకుండా డ్యూటీలు చేసుకోవాలని, నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో పనిచేయుచున్న హోంగార్డ్ ఆఫీసర్స్ తమ యొక్క విధులను జాగ్రత్తగా చేసుకోవాలని, అలాగే ఇటీవల కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ డ్యూటీ చేయువారు, బయట డ్యూటీలు చేయువారు తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకుండా హోంగార్డ్ కార్యాలయం నందు జిల్లాకు సంబంధించిన అన్ని యూనిట్లు రికార్డ్స్‌ను తనిఖీ చేసి రికార్డ్స్ మంచిగా మెయింటైన్ చేస్తున్నారని సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ తాము ఎదుర్కొనుచున్న పలు సమస్యలు పై హోంగార్డ్స్ ఆఫీసర్స్ కమాండెంట్‌కి వినతిపత్రం ఇవ్వగా, దానికి గౌరవ కమాండెంట్ సానుకూలంగా స్పందించి, ఈ సమస్యలు గురించి పై అధికారుల దృష్టిలో పెట్టి సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కమాండెంగ్ జిల్ల హోంగార్డ్ ఆఫీసర్స్‌లో లాంగ్ ఆబ్సెంట్, సస్పెండ్ అయిన వారి మీద తదుపరి క్రమశిక్షణ చర్యల్లో భాగంగా డిసిప్లినరీ కమిటీ నిమిత్తం మన జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జి.వినీత్‌ని కలిసి పలు విషయాలు చర్చించి, జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్‌లో, జిల్లా హోంగార్డ్స్‌కు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి కమాండెంట్ తన తరుపున, జిల్లా హోంగార్డ్స్ అందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.

# భార్యపై పెట్రోల్ పోసి నిప్పటించిన భర్త

**-భార్య పరిస్థితి విషమం**

**-మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలింపు**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**మంచుపల్లి, ప్రభాతవార్త :**



విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న సైదులు, కావేరీలకు నలుగురు సంతానం సైదులు కష్టపడి మేషన్‌ను పనిచేస్తూ నలుగురి సంతాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆ క్రమంలో పెద్ద కుమార్తె పెళ్ళికి ఎందగడంతో గార్ల మండలంలోని భూక్యా శ్రీధర్‌కు ఇచ్చి గత సంవత్సరం వివాహము. మూన్నాళ్ళ ముచ్చటగా వారి ఇరువురి సంసారం ముందుకు సాగలేదు తరుచూ వారికి గొడవలు జరుగుచుండటంతో తండ్రి పెద్దల సమక్షంలో రెండు మూడు సార్లు పంచాయతీ ఏర్పాటు చేశారు. అయినా భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు తట్టుకోలేక తల్లి ఇంటికి 6 నెలల క్రితం విద్యానగర్ కాలనీలోని నివాసానికి చేరుకుని భర్తకి దూరంగా ఉంటుంది. ఈ క్రమంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో భూక్యా శ్రీధర్ పథకం ప్రకారం ముందే భార్యని హతమార్చాలన్న ధృడ సంకల్పంతో తన వెంట పెట్రోల్ బాటిల్ మరియు లైటర్ తీసుకుని వచ్చి భార్య స్నేహను బయటకు రమ్మని గొండవకు దిగడంతో ఇరువురి మధ్య గొడవ ముదిరి ముందే తీసుకువచ్చిన పెట్రోల్‌ను ఆమెపై పోసి లైటర్‌తో వెలిగించాడు. ఈ క్రమంలో మంటల్లో చిక్కుకుని ఆర్తనాధాలతో స్నేహ మంటల్లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా ఆ ప్రదేశం అంతా భయబ్రాంతులకు గురై చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోగా నిందితుడు అక్కడి నుండి పరారవ్వడంతో స్థానికులు, పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని హుటాహుటిన జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్‌లు పరీక్షించిన అనంతరం భూక్యా స్నేహకు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారని మంచుపల్లి ఎస్సై సుమన్ తెలిపారు.

# ఈనెల 27న బండి సంజయ్ నిరుద్యోగ మార్చ్

**-వేలాదిగా నిరుద్యోగులు పాల్గొనాలి**

**-విలేఖరుల సమావేశంలో కోనేరు**

**కొత్తగూడెం ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఈనెల 27వ తేదీన జరగనున్న బండి సంజయ్ నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బిజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివరం బిజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 27వ తేదీన ఖమ్మంలో జరిగే నిరుద్యోగ సందర్భంగా ప్రత్యేక ర్యాలీ జరగనుందని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగ యువతులు దగపడ్డారని ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. టీఎస్పీఎస్సీ లీకేజీలకు కేటీఆర్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏ పరీక్ష జరిగిన లీకేజీలవుతున్నాయని, ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం సిద్ధపడుతున్న వారికి ప్రభుత్వం రూ.లక్ష చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నెలల నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ నిరుద్యోగ మార్చ్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని, నిరుద్యోగ యువత, ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# సిఎం చిత్రపటానికి విఆర్ఎల పాలాభిషేకం



మధిర,మే20ప్రభాతవార్త

రాష్ట్రవాప్తంగా ఉన్న విఆర్ఎలను రెగ్యూలరైజ్ చేస్తూ రాష్ట్రప్రభుత్వం,సిఎం కెసిఆర్ నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల మండలంలో పనిచేస్తున్న విఆర్ఎలు హర్షాతిరేకాలు వ్యక్తంచేసారు. శనివారం జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల ్‌రాజ్‌ను కలిసి ఆయనద్వారా ప్రభుత్వానికి, సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి స్వీట్లు పంపిణీచేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమపట్ల ప్రభుత్వం సిఎం సానుకూలంగా నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల తమ కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కాగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో పనిచేస్తున్న విఆర్ఎలకు చెందిన పూర్తి నివేదికలను అందచేయాలని జిల్లా కలెక్టర్లకు సిఎస్ శాంతికుమారి ఆదేశాలు జారీచేయడం జరుగగా, ఈమేరకు మండలాల వారిగా తహాశీల్దార్‌లు నివేదలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. విఆర్ఎల విద్యార్హతలు, సీనియారిటీల ప్రకారం వీరికి వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఖాళీగా ఉన్న సమానస్థాయి స్థానాల్లో భర్తీచేయడం జరుగుతుందని తెలిసింది. అలాగే అనారోగ్యకారణాలు, ఇతర కారణాలతో విఆర్ఎల వారసులకు ఉద్యోగబదిలీలపై కూడా సానుకూలంగా ఆదేశాలు ఇవ్వడంతో ఈమేరకు తదనుగునంగా నివేదికలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత వెసులుబాటు ద్వారా పెద్దఎత్తున ఉద్యోగబదిలీలకు ఆస్కారం కలిగే వీలుంది.

# ప్రభుత్వ స్థలాలు కబ్జా

**-పట్టించుకోని మండల అధికారులు**
**-కన్నెత్తి చూడని గ్రామపంచాయతీ అధికారి**
**-చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధులు**
**-కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్**

బోనకల్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆర్ఓబి కింద ప్రభుత్వ స్థలాలు దర్జాగా కబ్జా అయినప్పటికి మండల అధికారులు పట్టించుకోవడం లేదు. కాపాడిల్సిన అధికారులే ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుంది. గత ఏడాది ఆర్ఓబి కింద ఆక్రమణలన్నీ ఖాళీ చేయించి అభివృద్ధి పనులు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ మండల అధికారులను ఆదేశించారు. మండల అధికారులు కొంతమేరకు నాంచుడు ధరణి అవలంబించగా అప్పట్లో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో చేసేదేమీ లేక ఆక్రమణలను ఖాళీ చేయించారు. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులు చేయించారు. అందరికీ సమన్యాయం అందరికీ ఒకే పద్ధతిని పాటించాల్సిన అధికారులు రెండు చోట్ల ఆర్ఓబి కింద కాణాలలో అడ్డగోలుగా కబ్జా చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలు సిబ్బంది పనిచేయాల్సి ఉంటుంది. అన్ని గ్రామాలలో నిత్యం పనులను పర్యవేక్షించే ఎంపీడీఓ సాక్షాత్తు మండల కేంద్రంలోని నడిఒడ్డున ఉన్న ప్రభుత్వ స్థలాలను



ఆక్రమించుకున్న ఆటోవాలా గురించి పట్టించుకోకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. ఆక్రమించుకున్న స్థలాలకు ఫెన్సింగ్లు వేయడం నవ్విపోదురు కదా, నాకేటి సిగ్గు అన్నట్టుగా కబ్జాదారుల బాగోతం ఉందని అధికారులు అండదండతోనే ఇవన్నీ సాగుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎంపీడీఓ, గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోని ఆర్ఓబి కింద ఆక్రమణలు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించి అభివృద్ధి పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని రాక

బోనకల్ ప్రభాతవార్త:

జూన్ 4న జరిగే ప్రజాగర్జన బహిరంగ సభ జయప్రదం చేయడంలో



భాగంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండలంలోని ముష్టికుంట, బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట, మోటమర్రి గ్రామాలలో నేడు పర్యటించను న్నారని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ పర్యటనలో కూనంనేనితో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, తూము రోషన్‌కుమార్‌లు పాల్గొననున్నారన్నారు. కావున పార్టీ సభ్యులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.

## కామేపల్లిలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం

కామేపల్లి, మే 20 ప్రభాతవార్త :

కామేపల్లిలో మండలంలో ఉరుములు, మెరుపులతో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండు వేసవిలో ఆకాశం ఒక్కసారి మేఘావృతమై వర్షం కురిసింది. వర్షం రాకతో వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురియడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రజలు అంధకారంలో అవస్థలు పడ్డారు. 3రోజుల పాటు వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ వారు తెలియజేస్తుండటంతో ఇక భానుడి భగభగల నుండి ఉపశమనం లభించనుందని మండలవాసులు భావిస్తున్నారు. కాగా రైతులు మండలంలో ఖరీఫన సాగుకు సమాయత్తమవుతున్నారు. అందుకు సంబంధించిన ప్రాథమిక పనులను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం లోతు దుక్కులు దునడంపై దృష్టి సారించారు. భారీ వర్షం వలన ప్రధాన రహదారులపై చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. కరెంట్ స్థంభాలు కూడా గ్రామాల్లో కింద పడిపోయాయి. కామేపల్లి, కారేపల్లి క్రాసురోడ్డు సమీపంలో ఆర్‌టిసి బస్సుపై చెట్టుకొమ్మ విరిగిపడటంతో బస్సు అద్దాలు పగిలిపోయాయి. అయితే ప్రయాణీకులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. అందరు సురక్షితంగానే ఉన్నారు.





## జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలపై తహాశీల్దార్ సమావేశం



తిరుమలాయపాలెం, మే 20, ప్రభాతవార్త :

పాలేరు నియోజకవర్గంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలు కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఎమ్మెల్యే కందాళ్ళ ఉపేందర్‌రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం నందు 4మండలాల తహాశీల్దార్‌లతో వ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్దలాలు కేటాయించేందుకు ప్రభుత్వ స్దలాలను గుర్తించాలని ఆయన తహాశీల్దార్‌లను సూచించారు. వాళ్ళ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ డి పుల్లయ్య, మిగతా 3మండలాల తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.




## నేడు 'మందడపు' ద్వితీయవర్ధంతి

మధిర,మే20ప్రభాతవార్త

సిపిఐపార్టీకి చెందిన మాజీ జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు, రైతుసంఘం కార్యదర్శిగా పనిచేసిన దివంగత మందడపునాగేశ్వరరావు ద్వితీయవర్ధంతిని ఆదివారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో నిర్వహించనున్నట్లు ఆయన సతీమణి, జిల్లాసిపిఐ నాయకురాలు మందడపురాణి తెలిపారు. సాయంత్రం 5గం.లకు జరిగే కార్యక్రమానికి రాష్ట్రకార్యదర్శి కూనంనేనిసాంబశివరావు, రాష్ట్రనాయకులు బాగంహేమంతరావు తో పాటు జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, ఇతర నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున పార్టీ శ్రేణులు కార్యక్రమానికి హాజరుకావాలని ఆమె కోరారు.

## పాఠశాల నిర్మాణపనుల పరిశీలన



మధిర,మే20ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వపాఠశాల భవన పనులను శనివారం జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ పరిశీలించారు. త్వరితగతిన పూర్తిచేయడం ద్వారా వచ్చే విద్యాసంవత్సరానికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావచ్చునని ఆయన గుత్తేదారుకు సూచించారు. త్వరలోనే ఈభవన పనులు పూర్తికానున్నాయని ఈసందర్భంగా ఆయనకు తెలిపారు. ఈకార్యక్రమంలో బాగంగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పిడికిటిసాంబశివరావును ఆయన స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటిరుక్మిణమ్మ, డిసిసిబి వైఎస్‌చైర్మన్ దొండపాటివెంకటేశ్వరరావు తో పాటు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత



మధిర,మే20ప్రభాతవార్త

మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన కోటమార్తమ్మకు ఎమ్మెల్యే,సిఎల్‌పినేత భట్టివిక్రమార్క సిఫార్సుతో సిఎంఆర్ఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.21వేల చెక్కును కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ అందచేసారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పలువురున్నారు.

## 23న మండల పరిషత్ సమావేశం

మధిర,మే20ప్రభాతవార్త

ఈనెల 23న మధిర మండల పరిషత్ సాధారణ సర్వసభ్యసమావేశం మండలపరిషత్ సమావేశమందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపిడివో సిలార్‌సాహేబ్ తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన మంగళవారం ఉ.10.30ని.లకు నిర్వహించనున్న ఈసమావేశానికి మండల పరిధిలోని అధికారులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి, కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

# ఘనంగా ఎమ్మెల్యే శంకరన్న జన్మదిన వేడుకలు





**మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ శనివారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ జన్మదినం సందర్భంగా పులబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మొదటగా ఆలయాలను సందర్శించి ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మితో కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. స్థానిక ఐఎంఏ హాలులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్‌చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యేకు కేక్ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ముస్లిం మతపెద్దలు ప్రార్థనలు చేశారు. క్రిస్టియన్ బిషప్‌లు ప్రార్థనలు చేసి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఇటీవల విడుదలైన పదోవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థినివిద్యార్థులకు బహుమతులు అందజేసి వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. అదేవిధంగా మున్సిపాలిటీ సిబ్బందికి గిఫ్ట్‌పాక్ అందజేశారు. జిల్లాలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌డి ఆదిల్‌పాషా, ములగుండ్ల వెంకన్న, గుగులోతు కిషన్, చిట్యాల జనార్దన్, గుండా రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రం మహిళలకు అండ

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త**

బాధిత మహిళలకు, బాలికలకు భరోసా కేంద్రం అండగా ఉంటుందని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. భరోసా కేంద్రాన్ని స్థాపించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శనివారం కేక్ కట్‌చేసి సిబ్బందికి అభినందనలు తెలిపారు. మహిళల, బాలల రక్షణకు సత్వర సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. భరోసా సెంటర్‌ను ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు వివిధ కేసులలో అందించిన సహాయ సహకారాలు, విచారణ చేసిన కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, అత్యాచారం కేసులు జరుగగానే సంబందిత బాధితులను నేరుగా భరోసా కేంద్రానికి తీసుకరాగానే చట్టప్రకారం వారికి కావాల్సిన సూచనలు, సలహాలు తక్షణమే అందించాలని సిబ్బందికి సూచించారు. భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు డయల్ 100 లేదా భరోసా సెంటర్ ఎస్సై నెంబర్ 8712656936, ఆఫీస్‌నెంబర్ 7382260111 నెంబర్లకు పోన్‌చేసి సహకారాన్ని పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ఇంచార్జ్ డిఎస్పి రమణబాబు, సిఐ రవికుమార్, సతీష్, ఎస్సై దీపిక, భరోసా సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మిత్రబృందం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

## పాల్గొన్న ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వేసవికాలంలో ఎండ తాపానికి బాటసారులకు యాచకులకు స్థానికులకు దాహం తీర్చే సేవా దృక్పథంతో ఉమ్మడి జిల్లాల ఆర్యవైశ్య మిత్రబృందం ఆధ్వర్యంలో వరంగల్ మహనగరం 28వ డివిజన్లోని మేదర వీధిలో శనివారం సుమారు 900 మందికి మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ విచ్చేసి మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి తాపానికి చల్లటి మజ్జిగను అందిస్తున్న ఆర్యవైశ్యులకు మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు నిరుపేదలకు అన్నదానాలు బట్టల పంపిణి, ఉచిత కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఒలం సదాశివుడు, నాగేంద్రబాబు, పాలమురళి, ఎర్ర ప్రకాశం, శంకర్‌గోపాల్, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు. చీ



# పంచాయతీ కార్యదర్శిపై విచారణ



**దంతాలపల్లి, మే 20, ప్రభాతవార్త**

మండలపరిధిలోని గున్నెపల్లి గ్రామంలో మృతిచెందిన పెన్షన్‌దారుల పెన్షన్‌ను జూనియర్ కార్యదర్శి డ్రా చేసినట్లు ప్రజావాణిలో పిర్యాదు చేయగా పిర్యాదు నేపథ్యంలో శనివారం ఎంపివో విచారణ చేపట్టారు. కాగా గ్రామంలో 300మందికి పైగా పెన్షన్‌లు రాగా ఇందులో 30మంది లబ్ధిదారులు మృతిచెందగా వారి పెన్షన్‌ను గత రెండు సంవత్సరాల నుండి కార్యదర్శి డ్రా చేసినట్లు గ్రామానికి చెందిన రాంరెడ్డి, పొన్నాల వెంకన్నలు ఎంపిడివోకు పిర్యాదు చేశారు. వారి పిర్యాదు మేరకు చేసిన విచారణ నివేదికను డిపివోకి సమర్పిస్తామని ఎంపివో అప్సర్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటనారాయణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతో వ్యాధులు దూరం

## జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ



**చిట్యాల, మే 20, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణతో వ్యాధులను నివారించవచ్చని మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఒడితల గ్రామంలో సర్పంచ్ సాంభలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రీన్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మానవ మనుగడ మొక్కలపై ఆధారపడి ఉంటుందని, మొక్కలను విరివిగా నాటి పరిరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, ఏపిఓ హీలాం, పంచాయతీ కార్యదర్శి, టిఏ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌డి ఆదిల్‌పాషా

**మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు వీరాభిమాని అయిన మైనార్టీ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్‌డి ఆదిల్‌పాషా మసీదు ఎదురుగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి తన అభిమానాన్ని చాటుకున్నాడు. అనంతరం సీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిల్‌పాషా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పుట్టిన రోజు సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇలాగే ప్రజలకు సేవచేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. రాజకీయ రంగంలో మరెన్నో ఉన్నత పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ప్రజల మనిషి అని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా నిలిచారన్నారు. ఆపదలో ఉన్న అంటే నేనున్నా అంటూ ఎమ్మెల్యే శంకరన్న వారి సమస్యలను తన సమస్యగా తీసుకొని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నాడని కొనియాడారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దిన ఘనత శంకరన్నకే దక్కుతుందన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, సెంట్రల్ లైటింగ్, నర్సింగ్ కళాశాలలను తీసుకరావడంలో ముఖ్య భూమిక పోషించాడన్నారు. దేశ రక్షణ కొరకు సైనికులు ఎలా ఉన్నారో అలాగే మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల రక్షణ కొరకు ఎమ్మెల్యే సైనికునిగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ వచ్చే పుట్టినరోజు వేడుకకు ఎమ్మెల్యేగా గెలిపించుకొని కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్‌పాషా, సేవాలాల్ అధ్యక్షుడు వెంకన్న, సలీం, ఎస్‌డి వసీం, హరికిషన్, పాషా పాల్గొన్నారు.



# లయన్స్‌క్లబ్ కమిటీ ఎన్నిక

**తొర్రూరు రూరల్, మే20, ప్రభాతవార్త**

డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైటర్ గార్డెన్‌లో తొర్రూరు లయన్స్‌క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షునిగా కందగట్ల సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రేవూరి శ్రీధర్, కోశాధికారిగా పద్మం యాదగిరిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి సామాజిక సేవలు చేస్తున్న లయన్స్‌క్లబ్‌లో భాగస్వాములు అయినందున సంతోషకరంగా ఉందన్నారు. తద్వారా ప్రజలకు మరింత సేవ చేస్తామన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామన్నారు. అనంతరం నూతన పిఎస్టి, బోర్డు సభ్యులకు లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరుశురాములు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పొకల చందర్, డాక్టర్ రాజేందర్‌రెడ్డి, ఆర్.వెంకన్న, వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, తరుణి, వాజినపల్లి దీప, శైలజ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వనమా

పాల్వంచ, మే 20 - ప్రభాతవార్త:



పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డు వార్డుకు తిరుగుతూ పేషెంట్ల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకన్నారు. సమస్యలు ఏమన్నా ఉన్నాయాలేదా అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు రాజుగౌడ్, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, డాక్టర్లు ముక్కంటేశ్వరరావు, సోమరాజు దొర, సిబ్బంది పాల్గొన్నారు.

## సీహెచ్‌పీని సందర్శించిన రజాక్

కొత్తగూడెం, మే 20 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవీఆర్‌వోసీ ఓసీ ఈపీసీ సీహెచ్‌పీని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీరజాక్ ఆకస్మికంగా సందర్శించారు. పలు కార్మిక మౌలిక సదుపాయాల కోసం డీజీఎం సోమశేఖర్‌రావుతో మాట్లాడారు. కార్మికులు కూర్చోవడానికి బెంచీలు, బస్సు కోసం ఎదురు చూసే వారి కోసం రెస్ట్ షెల్టర్లు, క్యాంటీన్, రెస్ట్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంంలో పిట్ ఇంచార్జి కేవీ రావు, కృష్ణయ్య, నాగేందర్, లక్ష్మీప్రసాద్, నాగేందర్‌రావు, నాగయ్య, నగేష్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ క్రాంతి, ఉపేందర్ చారీ, గణపనేని శ్రీనివాస్, ఐవీ రెడ్డి, చంద్రమౌళి, జనగాం శ్రీనివాస్, వరప్రసాద్, కిష్టారం ఓసీ పిట్ సెక్రటరీ మురళి, బొంతు శ్రీనివాస్, సర్పంచ్ గుమ్మడి సాగర్, శంకర్‌బాబు, వినయ్, రాజమౌళి, మహేష్, జగన్నాథరం, కోటేశ్వరరావు, ఆర్‌వీ, ఆర్‌కే, స్వామిదాస్‌లు పాల్గొన్నారు.

## 11వ వేతన సవరణ పూర్తి మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్‌పై సంతకాలు

కొత్తగూడెం, మే 20 - ప్రభాతవార్త:



జేబీసీసీఐ 11వ వేతన కమిటీ 10వ సమావే శంలో కోల్‌కత్తాలోని కోల్ భవన్‌లో జరిగింది. ఈ సమావే శంలో అలవెన్సులపై నిన్న చర్చలు జరిపి సానుకూలంగా అంగీకారానికి వచ్చిన అంశాల్లో ఎంవోయూ లిఖిత పూర్వకంగా డాక్యుమెంట్ తయారు చేస్తున్నారు. చర్చల్లో కోలిండియా డైరెక్టర్ పర్సనల్ ఇతర సబ్సిడీ కంపెనీల సీఎండీలు సింగరేని డైరెక్టర్ బలరాం, జీఎం కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... అలవెన్సులపై అన్ని అంగీకరించిన అంశాలపై ఎంవోయూ డాక్యుమెంట్ తయారు చేయాలని పేర్కొన్నారు. అనంతరం యాజమాన్యం అగ్రిమెంట్ చర్చిస్తూ డాక్యుమెంట్ తయారు చేశారు. భోజనం అనంతరం కోలిండియా సీఎండీ ప్రమోద్ అగర్వాల్ పేర్కొన్నారు. బీఎంఎస్ నాయకులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఎంవోయూ ఎప్పటి నుంచి అమలు చేసానతరు... ఎరియర్స్ ఎప్పుడు చెల్లిస్తారని అడిగారు. చైర్మన్ మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా అమలు చేస్తానని తెలిపారు. వారు జూన్ నెలలో రిటైర్డ్ అవుతున్నారు దానికి ముందే అన్ని విషయాలపై తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అనంతరం ఎంవోయూపై అన్ని జాతీయ కార్మిక సంఘాల 36 మంది నాయకులు సంతకాలు చేయడం జరిగింది. సంతకాలు చేసినటువంటి కాపీని త్వరలో యాజమాన్యం స్క్యాన్ చేసి పంపిస్తామని అన్నారు. సంతకాలు అనంతరం కోలిండియా సీఎండీ సింగరేణి డైరెక్టర్ (పా) ఇతర సబ్సిడీ కంపెనీల చైర్మన్లు యూనియన్ నాయకులు సంతోషంగా మిఠాయిలు పంచుకున్నారు. ఈ విషయాలను ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్‌నాయక్ తెలిపారు.

## పాల్వంచ మున్నూరు కాపు సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం

పాల్వంచ, మే 20 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్నూరుకాపు సంఘం కార్యాలయాన్ని ఆదివారం ఉదయం 10.30 గంటలకు పాల్వంచ నటరాజ్ సెంటర్‌లో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ తెలిపారు. కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాల్వంచ పట్టణం, మండలంలో పదివేలకు పైగా మున్నూరు కాపు కులస్తులు ఉన్నారని, ఈ కార్యాలయం వీరందరికి అందుబాటులో ఉండటం కోసం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే పట్టణ, మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యకమ్రంలో ఆకుల ఆనంద్, చింతా నాగరాజు, మద్దుల వీరమోహన్‌రావు, బాలినేని సత్యనారాయణ, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఆది రాజేష్, మేడిశెట్టి సాంబశివరావు, ఆడపాసత్యనారాయణలు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన

పాల్వంచ క్రైం, మే 20 - ప్రభాతవార్త:




జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీటీమ్స్, అహ్తు స్థానిక జిల్లా కమిటీ, ఏరియా ఆధ్వర్యంలో మహిళలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలపై అవగాహన, బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, షీటీమ్ పాత్ర, ఇంపార్టెన్స్, డయల్ 100 విషయాల పట్ల అవగాహన కల్పించారు. సమస్య వస్తే డయల్ 100 లేదా షీ టీమ్ నంబర్ 8712682131కి కాల్ చేయాలన్నారు. షీటీమ్ ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... మహిళలు, బాలికలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, అందరూ సైబర్ నేరాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ, షీటీమ్స్ హెడ్ కానిస్టేబుల్ నాగయ్య పాల్గొన్నారు.






## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

జూలూరుపాడు, మే 20 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలో టీడీపీ ఆద్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 22వతేదీ సోమవారం ఉదయం 8.30 గంటలకు జూలూరుపాడు మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్‌రోడ్ వద్ద టీడీపీ మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ముఖ్య నాయకులు హాజరవుతారని, వైరా నియోజకవర్గ నాయకులు ఆరెం రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు చలమల గోవిందు, వడ్డే వెంకటనారాయణ, రోకటి నరసింహారావు, కోటం రాజు, పొదిలి రామారావు, లక్ష్మణరావు, అనీల్, సాయిన్ని, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

జూలూరుపాడు, మే 20 - ప్రభాతవార్త:



మండలంలోని సరిహద్దు వినోభానగర్ గ్రామం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసి సిబ్బందితో కలిసి సీఐ వసంత్‌కుమార్, ఎస్సై గణేష్‌లు తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, లిక్కర్ అక్రమ రవాణా, పశువుల అక్రమ రవాణాలను నివారించేందుకు చెక్‌పోస్టును ఉన్నతాధికారి ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశారు.

## ప్రజలు స్వేచ్ఛ పాల్వంచకు సహకరించాలి

పాల్వంచ, మే 20 - ప్రభాతవార్త:

ప్రజలు స్వచ్ఛ పాల్వంచగా ఏర్పడేలా మున్సిపాలిటీకి సహకరించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మేరే లైఫ్ మేరే స్వేచ్ఛ షహర్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం పాత పాల్వంచలోని కమ్యూనిటీ హాల్ వద్ద ఆర్‌ఆర్‌ఆర్ కార్యక్రమం నిర్వహించారు. గృహ యజమానులు తమ ఇంటిలో మిగిలిపోయిన పనికిరాని వస్తువులను, చెత్తను సెంటర్‌కు తీసుకురావాలని, వాటిలో ఉపయోగపడే వస్తువులను ఉపయోగించేకునే వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపయోగపడని వస్తువులను డీఆర్‌సీసీ కేంద్రానికి తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజేష్, బొందిల రామారావు, గడ్డం రమణయ్య, రూబెన్, పాశం గోపాలరావు, ఆర్‌పీలు వై.అరుణకుమారి, సాబీరా బేగం తదితరులు పాల్గొన్నారు.






## బాధ్యతారాహిత్యంతో వరిమొళ్ళల్లో చెలరేగిన మంటలు

### -భయబ్రాంతులకు గురైన చుట్టుపక్కల ప్రజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కొంతమంది రైతులు బాధ్యతా రాహిత్యంగా వరి మోళ్ళకు నిప్పు పెట్టడంతో ఆ మంటలు భారీగా ఎగసి పడి చుట్టూ పక్కల పొలాలకు వ్యాపించడంతో సమీప ప్రాంతాలలో ఉన్న ప్రజలు భయబ్రాంతులకు గురైన సంఘటన శనివారం రాత్రి రామచంద్రాపురం సమీపంలో జరిగింది. దుమ్ముగూడెం మండల పరిధిలోని రామచంద్రాపురం చెరువు కింద ఇటీవల వరి వ్యవసాయం చేసిన రైతులు వరి కోతలు కోసి పండిన ధాన్యాన్ని ఇంటికి తరలించారు. కాగా వరి మొళ్ళల్లో ఉన్న మోళ్ళకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో వరి మొళ్ళల్లో మంటలు వ్యాప్తి చెంది చుట్టు పక్కల మొళ్ళకు వ్యాపించారు. దీంతో కేశవపట్నం గ్రామసమీపంలోని ప్రధాన రహదారిపై వెళ్తున్న వాహనదారులు,



ప్రయాణికులు, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ఆ మంటలను చూసి భయబ్రాంతులకు గురయ్యారు. ప్రజలు చూస్తుండగానే మంటలు అతివేగంగా చుట్టుపక్కల వరిమొళ్ళకు వ్యాపించారు. కొంతమంది రైతులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పలు అగ్నిప్రమాదాలు కూడా సంబవిస్తున్నాయి. దీనిపై రైతులు అవగాహన కల్పించుకుని వరిచేలకు మంటలు పెట్టకుండా ప్రత్యామ్నాయం చూసుకోవాలని, తద్వారా అగ్నిప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

## గుండెపోటుతో యువ రైతు మృతి

సుజాతనగర్ ప్రభాతవార్త:



మండలంలోని జాఫ్లతండా గ్రామానికి చెందిన ఉమ్మడి సింగభుపాలెం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు, సుజాతనగర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్య దేవా నాయక్(41) శనివారం మృతి చెందారు. ఆ యువరైతు తన సొంత పొలానికి మిర్చి కట్టెలు భార్యభర్తలు కుప్ప చేయడానికి వెళ్లగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన తిరిగి ఇంటికి వచ్చారు. కొద్దిసేపటికే మంచి నీరు త్రాగి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో అకస్మాత్తుగా గుండెలో నొప్పి రావడంతో అక్కడికి అక్కడే కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు హాస్పటల్‌కు తరలించే క్రమంలో తుది శ్వాస విడిచారు. ఈ యువరైతు అకాలమరణంతో జాఫ్లతండా గ్రామప్రజలు శోకసంద్రంలో మునిగింది. మృతుడికి భార్య శాంతి ఇద్దరు కుమారులు తులసి అభిరామ్, అఖిల్ ఉన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం



భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# గాలి దుమారానికి రెండిళ్ళు ధ్వంసం

### -నిరాశ్రయులైన రెండు ఆదివాసీ కుటుంబాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని కోయనర్సాపురం గ్రామంలో శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారానికి రెండు ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కోయనర్సాపురం గ్రామానికి చెందిన పాయం కామయ్య, పెడకం కాంతమ్మ, లకు చెందిన ఇంటి పైకప్పుడు గాలి దుమారానికి లేచిపోయాయి. దీంతో ఇంట్లో ఉన్న కుటుంబసభ్యులు సమీపంలో ఉన్న బంధువుల ఇంట్లో తలదాచుకున్నారు. ఈ గాలి దుమారానికి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరగా పడిపోయాయి. కొన్ని వస్తువులు గాలి దుమారానికి కొట్టుకుపోయాయి. పేద కుటుంబాలకు చెందిన ఆదివాసీలు నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వ అధికారులను, వలు స్వచ్ఛంద సంస్థలకు గ్రామ యూత్ కమిటీ విజ్ఞప్తి చేసింది.





## వన సంరక్షణ కోరుతూ IIరాష్ట్రాలు సైకిల్‌పై యాత్ర

### -భద్రాచలం చేరుకున్న విజయ గోపాలకృష్ణ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



కర్ణాటక రాష్ట్రంలోని రామచూరు జిల్లా సింధనూరుకు చెందిన చాట్రాజుల విజయ గోపాలకృష్ణ దేశ శాంతి, జల, జంతు, వన సంరకణ కోరుతూ మార్చి 11, 2023 సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఇప్పటివరకు ఘనాపూర్, తుల్జాపూర్, షిరిడీ, నాసిక్, త్రియంబకేశ్వరం, గుజరాత్ తదితర రాష్ట్రాలు తిరుగుతూ శనివారం భద్రాచలం చేరుకున్నారు. ప్రపంచ శాంతి, వన సంరక్షణ, జల, జంతు సంరకణ గురించి అవగాహన కల్పిస్తూ చత్తీస్‌ఘడ్, ఒరిస్సా తదుపరి బుద్ధగయ వెళ్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు విజయగోపాల్‌ను కలిసి ఆహారవసరాలకు కొంత నగదు సహకారం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశ

## ఘనంగా జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదిన వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో జూనియర్ ఎన్‌టీఆర్ జయంతి వేడుకలను శనివారం ఎన్‌టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు ఎస్కే అజీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శనివారం తన 20వ సంవత్సరం బ్లాక్ బస్టర్ రికార్డ్ హిట్ అయిన సింహాద్రి సినామా తన పుట్టిన రోజున మరలా విడుదల అవ్వడం హర్షణీయమని, కావున పెద్దఎత్తున నందమూరి అభిమానుల మధ్య ఈ సినిమా రెండు రోజులు ప్రదర్శించబడుతుందని అభిమానులు వచ్చి ఈ చిత్రం చూసి మరలా 20 సంవత్సరాల తరువాత కూడా సరికొత్త రికార్డు సృష్టించాలని ఆ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సుల వారి కుటుంబం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు గుంటూరు కృష్ణప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, డాక్టర్ రాజేష్, ఎన్‌టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమీషనర్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఆదివారం జరిగే జాబ్ మేళాకు 15వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులు రానున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ శనివారం నగరంలోని ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కాలేజ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బంది చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా వివిధ ప్రముఖ కంపెనీలను ఒప్పించి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐటి, హోటల్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, విప్రో వంటి సంస్థలు, ప్రైవేట్ రంగ బ్యాంకులు మేళాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కేవలం శాంతి భద్రతల పరిరక్షణకు మాత్రమే పరిమితం కాకుండా కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నిరుద్యోగ యువతకు పోలీస్ రిక్రూట్మెంట్‌లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జాబ్ మేళాలను సైతం నిర్వహిస్తూ ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ సుభాష్ చంద్రబోస్, టౌన్ ఏసీపీ గణేష్, ఎస్బీ ఏసీపీ ప్రసన్నకుమార్, ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆత్మబంధువు మంత్రి అజయ్‌కుమార్

**-కృతజ్ఞత సభను జయప్రదం చేయండి**

**-ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ**


**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం జర్నలిస్టుల 20 సంవత్సరాల కలను నెరవేర్చిన చారితర్దుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అని టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పటి తెలంగాణలోనూ ఏ మంత్రి సాధించలేని ఘనతను ఆయన సాధించారన్నారు. టియుడబ్ల్యూజె(ఐజెయు) సమావేశం శనివారం ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాంనారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమావేశంలో ఆమోదింపజేయడం వెనక మంత్రి కేటాయిపజేయడమే కాకుండా మంత్రి వర్గ సమావేశంలో ఆమోదింపజేయడం వెనక మంత్రి అజయ్ అవిరళ కృషి, పట్టుదల దాగి ఉన్నాయన్నారు. ఆయన శాసనసభ్యునిగా అయిన నాటి నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచనతో కృషి చేశారన్నారు. జర్నలిస్టులతో సన్నిహితంగా ఉంటూ వారి ఇబ్బందులను తెలుసుకుని వారికి బాసటగా నిలవడం పట్ల టియుడబ్ల్యూజె(ఐజెయు) కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. జర్నలిస్టు సమాజానికి ఇండ్ల స్థలాలను సమకూర్చిన మంత్రి అజయ్‌కు కృతజ్ఞతలు తెలిపి సత్కరించడం కోసం ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జెడ్పి సమావేశ మందిరంలో కృతజ్ఞత సభను ఏర్పాటు చేసినట్లు రాంనారాయణ తెలిపారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇండ్ల స్థలాల సాధన కోసం టియుడబ్ల్యూజె(ఐజెయు) వివిధ రూపాలలో ఆందోళనలు నిర్వహిస్తూ వచ్చిందన్నారు. అర్హత కలిగిన ప్రతి జ్నలిస్టుకు నివాస స్థలం అందాలన్నదే టియుడబ్ల్యూజె(ఐజెయు) లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, యూనియన్ జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, యూనియన్ జిల్లా నాయకులు మోహినుద్దీన్, నలజాల వెంకట్రావు, వై.మాధవరావు, తాళ్లూరి మురళి, జనార్ధనాచారి, నామ పురుషోత్తం, బసవేశ్వరరావు, వాసు, భూపాల్, మహేందర్, అయ్యప్ప, కమటం శ్రీను, మేడి రమేష్, భవానిసింగ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నా బిఆర్ఎస్

**-తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడిశాల రామనాథం**

**పినపాక ప్రభాతవార్త :**
కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆందోళనకు గురవుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంఒల ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలోను, కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని కాదని, కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీని అఖండ విజయంతో గెలిపించారని ఆయన అన్నారు. బీజేపీ ప్రభుత్వంతో పేద బడుగు బలహీన మధ్యతరగతి ప్రజలు నిత్యవసర ధరలు పెరిగి అదేవిధంగా పెట్రోలు, డిజీల్ రేట్లు భారీగా పెరగడంతో తీవ్ర ఇబ్బందులకు గురై బీజేపీ ప్రభుత్వాన్ని గద్దధించి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో పెట్రోల్ రూ.60, డిజీల్ రూ.40లకు తగ్గించడమే కాకుండా రాబోయే రోజుల్లో నిత్యవసర ధరలను కూడా తగ్గించడం జరుగుతుందని అన్నారు. కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా సిద్ద రామయ్య, ఉప ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వమే ఏర్పాటు చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక ప్రభుత్వాన్ని చూసిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావాలని ముక్తకంఠంతో కోరుతున్నారని, ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రాష్ట్ర దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఆయన అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంత అవినీతి కటుంబ పాలనకు విసుకు చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు




## ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన మేయర్, మున్సిపల్ కమీషనర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల 53వ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వెనుక ప్రాంతంలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ఖమ్మం నగర మేయర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. నగరాలు, పట్టణాలు మరింత శుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మేరీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈనెల 20 నుండి జూన్ 5వరకు సాగుతుంది. ఇందులో భాగంగా వార్డులు డివిజన్‌లోని వృధాగా ఉన్న వస్తువులను, సామాగ్రిని తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆర్ రెడ్యూస్ రీసైకిల్ కేంద్రాలను ఏర్పాటు చేసి నిరుపయోగంగా ఉన్న సామాగ్రి సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మెరుగైన ఫలితాలు సాధించిన మున్సిపాలిటిని ఢిల్లీలో జూన్ 10వ తారీఖున అవార్డులో సత్కరిస్తాని, మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షెహర్‌లో భాగంగా నగరపల సంస్థ ఖమ్మం మున్సిపాలిటి పరిధిలో ఇళ్లలోని నిరుపయోగంగా ఉన్న అన్ని సామాగ్రి ప్లాస్టిక్ డబ్బాలు, రేకులు, పుస్తకాలు, పేపర్లు తదితర వస్తువులు సేకరించి రియూస్, రీసైకిలింగ్ చేయడమే లక్ష్యంగా మేరి లైఫ్ మేర స్వచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మేరీ లైఫ్ మేరీ షహర్‌లో భాగంగా ప్రతి డివిజన్‌లో ఒక ట్రిపులర్ సెంటర్‌ను ఏర్పాటు చేసి డివిజన్ పరిధిలోని నిరుపయోగంగా ఉన్న వస్తువులను సేకరించి రియూజ్, రీసైకిలింగ్ చేసే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. కావున ప్రతి వార్డులో అందుబాటులో ఉన్న ట్రిపులర్ సెంటర్‌లో ప్రతి ఒక్కళ్లు మన వంతుగా నిరుపయోగంగా ఉన్న వస్తువులను సెంటర్‌కి అందించి ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు

**లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలం పరిసర ప్రాంత క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తిని నింపాలనే ఉదేశ్యంతో ఏర్పాటు చేసిన రెండు రోజుల వాలీబాల్ టోర్నమెంట్ శనివారం రామచంద్ర డిగ్రీ కళాశాలలో ప్రారంభించిన జిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు మొత్తం ఎనిమిది టీములు ఈ పోటీలో పాల్గొని ఆడగా బంగారు చెలక, పనుగుడు చెలక గ్రామాలు ఫైనల్లో తలపడనున్నాయి. రేపు జరగబోయే మ్యాచ్‌లో విజయం సాధించిన జట్లకు డాక్టర్ గడల శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉంటుందని తెలిపారు. మొదటి బహుమతి రూ.12వేలు, రెండో బహుమతి రూ.9వేలుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జీఎస్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.






## దివ్యాంగుల బస్ పాస్‌లకు ధరఖాస్తులు

మణుగూరు, ప్రభాతవార్త, మే 20:



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో దివ్యాంగులకు ఆర్టీసీ బస్ పాసులకు శనివారం ధరఖాస్తులను స్వీకరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బాడిష సతీష్ ఆధ్వర్యంలో ఆర్టీసీ సిబ్బందికి దివ్యాంగులకు సంబంధించిన రుసుముతోపాటు అవసరమైన సర్టిఫికేట్ల జిరాక్స్ కాపీలు అందజేశారు. ఈ నెల 22న దివ్యాంగులకు బస్ పాసులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఉపేందర్, ఏఎన్ఎం శ్రావని, సునిత, నర్సమ్మ, సత్యవేణి, రమా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ ప్రక్రియలో పీవీ కాలనీ రోడ్డు పనులు

మణుగూరు, ప్రభాతవార్త, మే 20:



మణుగూరు మండలం కూవనరం రైల్వే గేట్ నుండి పీవీ కాలనీ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియలో ఉందని కూనవరం సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావులు అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో సుమారు రూ.9 కోట్ల వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా నిధులు వచ్చాయని, టెండర్ ప్రక్రియలో ఉందన్నారు. త్వరలోనే రోడ్డు పనులకు ప్రభుత్వ విప్ రేగా శంకుస్థాపన చేయనున్నారని అన్నారు. ఎస్‌డీఎస్, సీఎస్ఆర్ నుండి రోడ్డు పనులకు నిధులు మంజూరు వచ్చాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్జున్‌రావు, వెంకన్నలు పాల్గొన్నారు.

## జన ఆరోగ్య సమితి సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, మే 20:

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ఉప కేంద్రాల్లో ఆయుశ్మాన్ భారత్‌లో భాగంగా జన ఆరోగ్య సమితి సమావేశాలను నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశాల్లో ఆరోగ్య ఉప కేంద్రాల్లో జరుగుతున్న సేవలు తదితర అంశాలపై చర్చిండం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, దయామణి, రాంప్రసాద్, నాగజ్యోతి, జ్యోతికుమారి, విజయ తదితరులు పాల్గొన్నారు



# హక్కుల సాధన టీబీజీకేఎస్‌కే సాధ్యం

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 20:



సింగరేణి కార్మిక వర్గానికి హక్కులు సాధించిపెట్టింది టీబీజీకేఎస్సేని హక్కుల సాధన టీబీజీకేఎస్‌తోనే సాధ్యమని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని జయశంకర్ సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయం నందు నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాల హక్కు మొదలు అనేక హక్కులు తిరిగి సాధించామన్నారు. కోల్ ఇండియాలో లేని హక్కులు కూడా కార్మిక వర్గానికి అందించిన ఘనత టీబీజీకేఎస్‌కే దక్కుతుందన్నారు. కొండాపురం భూగర్భ గని పునఃప్రారంభంతో పాటు అండర్‌గ్రౌండ్ మజ్దూర్లకు తక్కువ సమయంలో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పదోన్నతులు సాధించామన్నారు. ఏరియాలో కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేశామన్నారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్దే తమ యూనియన్ ధ్యేయమన్నారు. ఎప్పుడు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు వచ్చిన టీబీజీకేఎస్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అబ్దుల్ రవూఫ్, కాపా శివాజీ, డి.వీరభద్రయ్య, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, బి.కృష్ణ, రమేష్‌బాబు, బి.వెంకటేశ్వర్లు, అశోక్, అన్ని గనులు, డిపార్టుమెంట్ల ఫిట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-అంబేద్కర్ విగ్రహానికి వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 20:



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమకారులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి అదేశాల మేరకు ఈ నెల 9 నుండి జూన్ 9 వరకు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఉద్యమ కారులకు ఝార్కండ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా పెన్షన్, ఉచిత ప్రయాణం కోసం బస్, ట్రైన్ పాస్‌లు, వడ్డీ లేని రుణాలు, 300 గజాల ఇంటి స్థలం, ప్రభుత్వ పథకాల్లో 20 శాతం వాటా కేటాయించాలని అదేవిధంగా నామినేటెడ్ పదవులు ఉద్యమకారులకు కల్పించాలని వారు కోరారు. కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ముస్లిం మైనారిటి బంధు ఇవ్వాలి

అశ్వాపురం,మే20,ప్రభాతవార్త.

ప్రభుత్వం ముస్లిం మైనారిటీ బంధు ఇవ్వాలని ముస్లిం మైనారిటీ సంక్షేమసమితి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యాకూబ్‌పాషా డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమూద్ ఖాన్ ఆదేశాలమేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షులు అశ్వాపురం జమామసీదును సందర్శించి, స్థానిక ముస్లిం సోదరుల యోగక్షేమాలను తెలుసుకొని మాట్లాడుతూ ప్రభుత్వం ఇతర కులాలకు ఇచ్చినట్లే ముస్లిం మైనారిటీలకు సంక్షేమపథకాలు వర్తింపజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో ముస్లిం మైనారిటీ సంక్షేమసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా, మండల అధ్యక్షులు షేక్ సత్తార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అజీజ్, కోశాధికారి ఎండి నాగూల్ పాషా, మైనారిటీ పెద్దలు జమాల్, సయ్యద్‌ఖాదర్, కార్యవర్గ సభ్యులు షేక్ బారీ, సయ్యద్ షేక్ ముజ్మిల్, షేక్ యాకూబ్ పాషా, షేక్ వహీద్, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కుబడిగా మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

**-పావలావంతు ప్రజాప్రతినిధులు హాజరు**

అశ్వాపురం,మే20,ప్రభాతవార్త.



మండల పరిషత్ సాధారణ సర్వసభ్యసమావేశం శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన పావలావంతు ప్రజాప్రతినిధులతో మొక్కుబడిగా సాగింది. మండలంలోవున్న 24పంచాయతీలలో కేవలం ఆరుగురు సర్పంచులు, 12మంది ఎంపీటీసీలకు నలుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరయ్యారు. వివిధశాఖల అధికారులు గడచిన మూడు మాసాలలో చేపట్టిన పనులను నివేదించారు. మండుతున్న ఎండల ప్రభావానికితోడు, సర్వసభ్యసమావేశానికి హాజరైనా ఒరిగేదేముందిలేననే ఆలోచన ప్రజాప్రతినిధుల మనసులో వుండబట్టే డుమ్మా కొడుతున్నారని అధికార పార్టీ ప్రజాప్రతినిధులే పేర్కొనడం ఆలోచించాల్సిన విషయం. పంచాయతీలలో నిధులులేక, సిబ్బందికి ఆరుమాసాలుగా జీతాలు చెల్లించలేని స్థితిలో వున్నామని, అప్పులుచేసి ఇప్పటి వరకూ పంచాయతీలను లాక్కొచ్చామని, బిల్లులు ఎప్పుడు వస్తాయో, అప్పులు ఎలా తీర్చాలో ,నిరాశ నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడటంవల్లే సమావేశానికి హాజరుకావాలన్నా మనసొప్పడంలేదని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అంటున్నారు. అధికారులు నివేదికలు చదివిన తర్వాత పనులున్నాయని వెళ్లిపోవడంతో సమావేశం ముగింపుసమయానికి వేదికపైనున్న వారు మిగలడం గమనార్హం. సమావేశంలో వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, అశ్వాపురం, అమెర్దా, మిట్టగూడెం, గొల్లగూడెం, నెల్లిపాకబంజర, బట్టీలగుంపు సర్పంచులు, అశ్వాపురం, తుమ్మలచెరువు, గొందిగూడెం ఎంపీటీసీలు, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు, డిప్యూటీ తహశీల్దార్ మణిధర్, సూపరింటెండెంట్ ఈశ్వర్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## నకిలీవిత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు

అశ్వాపురం,మే20,ప్రభాతవార్త.



నకిలీవిత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు చేపడతామని మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు శనివారం అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో మండల ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ యజమానులకు మండల వ్యవసాయాధికారి సమక్షంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని, ప్రతిషాపులో విత్తనాల ధరలు, స్టాక్‌కు సంబంధించిన వివరాలు స్టాక్‌బోర్డుపై రాయాలని, లైసెన్స్ విధిగా రెన్యూవల్ చేయించుకోవాలని, అక్రమాలకు పాల్పడితే పీడీయాక్టు నమోదుచేసి, లైసెన్స్ రద్దుచేస్తామని హెచ్చరించారు. రైతులకు పలు సూచనలు చేస్తూ అపరిచిత వ్యక్తులవద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దని, లైసెన్స్‌వున్న షాపులవద్దనే విత్తనాలు కొనుగోలుచేయాలని, బిల్లులు తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. డిప్యూటి తహశీల్దార్ మణిధర్, సీఐ చెన్నూరి శ్రీనివాస్, ఎస్సైలు జితేందర్, సురేష్ పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

ఐకెపి వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని బీఎస్పీ ఇల్లందు నియోజక వర్గ ఇంచార్జీ బాదావత్ ప్రతాప్‌నాయక్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గత 34 రోజులుగా వివోఏల నిర్వాధిక సమ్మెకు శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్‌నాయక్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి వివోలు గ్రామంలో మహిళలు సంఘాలను కూడగట్టుకొని సమావేశాలు పెట్టి సంఘాలు ఏర్పాటు చేసి పొదుపు కట్టించి లోన్లు ఇప్పించి బ్యాంకులోను, శ్రీనిధిలోను గ్రామ సంఘం నుండి లోన్లు ఇలా అనేక రకాల ప్రభుత్వం నుండి సర్వేలు ప్రభుత్వ పథకాలన్ని కూడా గ్రామాలలో మహిళలకు చేర్చడం కీలక పాత్ర వహిస్తున్నారు. వారి యొక్క ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు. వారికి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఈ ఆర్‌పి ఉద్యోగాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐకెపి వివోఎలు 34 రోజులుగా సమ్మె చేస్తున్న ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించడం లేదని మహిళాభివృద్ధి తెలంగాణలో చాలా గొప్పగా ఉందని చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సమస్యలు పరిష్కరించడంలో మహిళా సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందుతుందని విమర్శించారు. వివోఏల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణిని వీడి చర్చలకు పిలిచి సమ్మెను విరమింప చేయాలని అలా స్పందించని పక్షంలో అన్ని ప్రజా సంఘాలను కార్మిక సంఘాలను అన్ని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కార్యాచరణ సిద్ధం చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతాకుల కాంతారావు, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు తచ్చడి సత్యనారాయణ దొర, మండల నాయకులు రాంప్రసాద్, లోకేష్, వివోఏల మండల కమిటీ అధ్యక్షురాలు జి. చంద్రకళ, కార్యదర్శి గౌసియా, ఉపాధ్యాక్షురాలు జయ, శిరోమణి, ఉపేంద్ర, సుగుణ, స్వరూప, లలిత, రావేలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

కల్లూరు, మే 20, ప్రభాతవార్త

కల్లూరు మండలంలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో మల్లికా గ్రామసమాఖ్య (తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) సెర్ఫ్-డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్‌ను శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు సెంటర్ తూర్పుర యంత్రాలను కల్పించాలని, కనీస సౌకర్యాలు, కనీస సదుపాయాలు



కల్పించాలని, రైతులు ధాన్యం రవాణ మరియు మిల్లర్ల దగ్గర ఎదుర్కొంటున్న తరుగు గురించి రైతులు ఏ మిల్లులకు ధాన్యం సరఫరా చేస్తున్నారు తదితర మిల్లుల వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు సెంటర్ వారు తూర్పుర యంత్రాలు కల్పించాలని, కనీస సౌకర్యాలు, కనీస సదుపాయాలు కల్పించాలని, రైతులు ధాన్యం రవాణా, మిల్లర్ల దగ్గర ఎదుర్కొంటున్న తరుగు గురించి ఏ మిల్లులకు ధాన్యం సరఫరా చేస్తున్నారు ఆ యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది. మిల్లులకు రైతుల ధాన్యం పంపుతున్నారు, మిల్లుల వివరాలు అడిగి



తెలుసుకున్నారు. రైతులు ట్యాబ్ ఎంట్రి తూర్పార పద్ధతులు విధానం గురించి తరుగు ఉండకుండా ఉండేందుకు తూర్పార గురించి గాలి పంకాల ఏర్పాటు ప్రత్యేక పద్ధతులు గురించి తెలిపారు. నాణ్యమైన ధాన్యం అమ్మే విధంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా త్రాగునీరు, షామియానా, కుర్చీలు, రైతుల ధాన్యం తడవకుండా పరదాలు సెంటర్‌కు తగ్గట్టు కొనుగోలు చేసి సౌకర్యం కల్పించాలని, మల్లికా గ్రామ సమాఖ్య కమిటీ కొనుగోలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అదే విధంగా శాశ్విత ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు కమిటీకి విచ్చన కమీషన్ నుండి మహిళా సంఘాలు సభ్యులు మల్లికా గ్రామ సమాఖ్య నందు శివాలయం ప్రాంగణంలో రైతుల సౌకర్యార్థం శాశ్వత ప్రాతిపదికన షెడ్డు నిర్మించాలని తెలిపారు. అంతకు ముందు అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి మెరుగు విద్యాచందన, డిపిఎం దరగయ్య, ఏపిఎం ఎం. వెంకట రామారావు, మాజీ కల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, ఆర్డిఓ సూర్యనారాయణ, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, డిటి చెరుకూరి సత్యనారాయణ, ఎంపిడిఓ రవికుమార్, మండల పంచాయితీ అధికారి



వీరస్వామి, డిఎం సోములు, డిఎస్ఓ రాజేందర్, ఎఎంటి నరసింహారావు, వ్యవసాయ అధికారి విజయ, ఏఓ రూప, ఎఈఓ దీపిక, వెంకట రమణ, సీసీ వెంకట రావమ్మ, వాసిని నారాయణరావు, కొనుగోలు కమిటీ రామలక్ష్మి, శివ, రైతులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం



కల్లూరు, మే 20, ప్రభాతవార్త

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు కల్లూరు టీఎన్జీవోస్ సభ్యత్వ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు యూనిట్ అధ్యక్షులు వజీరుద్దీన్, సెక్రటరి పాతూరి సవర్జంపాల్, ట్రెజరర్ రామారావు, సెక్రటరి ఛార్లెస్, ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి విరిగిన చెట్లు

తల్లాడ, మే 20, ప్రభాతవార్త



మండల పరిధిలోని తల్లాడ - అన్నారుగూడెం రహదారి మధ్యలోగల లక్ష్మీనగరం వద్ద ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి చెట్లు నెలకొర గటంతో ట్రాఫిక్ న్థంభించిపోయింది. చీకట్లో చెట్లు నెలకొరగటంతో భయానక పరిస్థితి నెలకొనగా విద్యుత్ కూడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెద్ద పెద్ద చెట్లు నేలకొరగటంతో చెట్లను తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధికరించారు.




## ప్రజలకు అందుబాటులో వైద్యం

### - బస్తీ దవాఖానా ప్రారంభించి ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ప్రజలకు వైద్యాన్నిఅందుబాటులోకి తెచ్చే విధంగా బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో రూ.13 లక్షలు, 12వ వార్డులో రూ.13 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ బస్తీ దవాఖానాలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. బస్తీ దవాఖానాలో ఉచిత వైద్యం, సంప్రదింపులు, నిపుణుల సేవలు, రోగ నిర్ధారణ పరీక్షలు, టెలిమెడిసిన్ సౌకర్యాలు బస్తీ వాసులకు, నిరుపేదలకు వరంగా అందుబాటులోకి వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి పథకాలు చేరే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు.

ప్రారంభ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, 12వ వార్డు కౌన్సిలర్ సిలివేరి అనిత, 3వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీను, 13వ వార్డు కౌన్సిలర్ కడగంచి పద్మ, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శిరీష, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కవిత, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, నాయకులు సిలివేరి సత్యనారాయణ, పెండ్యాల హరికృష్ణ, పీవీ కృష్ణారావు, పర్రె శ్రీను, ఎస్కె పాషా, గిన్నారపు రాజేష్, రాకేష్, సతీష్, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయాలపాలైన వ్యక్తికి ఆర్థిక సహాయం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



ఇల్లెందు పట్టణ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన జీవన్‌పాసీ అనే వ్యక్తి బొగ్గు పెళ్ల పడి గాయాల పాలయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో ఉండటంతో శనివారం శివశక్తి దండు సారయ్య (సారిక), జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ పెండెకట్ల యాకయ్యలు ఆయన గృహానికి వెళ్లి రూ.3 వేల ఆర్థిక సాయంతో పాటు క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ సింగరేని సంస్థకు చెందిన బొగ్గు లారీలలో తరలించే క్రమంలో రోడ్డు వెంట ఉన్న జీవన్ పాసి పై పడటం జరిగిందన్నారు. ఆ ఘటనలో ఆయనకు తలపై 56 కుట్లు పడటం బాధకరమని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కూలీ చేసుకొని జీవనం సాగించే జీవన్‌కు ఇలా జరగడం దురదృష్టకరమని అన్నారు. ఆపదలో ఉన్న ఎవరికైనా తమవంతు సాయం చేస్తామని వారన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు ఆవునూరి గణేష్, మేకల నాగేశ్వరరావు, నతారి రంజిత్, సోను తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన డీజీఎం పర్సనల్

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ఏరియాలోని సింగరేణి సేవా సమితి ద్వారా జేకే కాలనీలోని బి-7 క్వార్టర్‌లో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని ఏరియా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సందర్శకుల పుస్తకం, రోజువారి దిన పత్రికల వివరాలు, గ్రంథాలయ పరిసరాలు పరిశీలించారు.

# మెడికల్ షాపులపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి

*దమ్మపేట రూరల్ ,మే 20 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని మందుల షాపులపై ఇటీవల జిల్లా డ్రగ్ ఇనస్పెక్టర్ సంపత్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఐతే గురువారం నుండి శుక్రవారం వరకు తనిఖీలు చేసిన పిమ్మట అతి జాగ్రత్తగా సమాచారం ఎవరికీ తెలియనీయకుండా మండలంలో రెండు మందుల షాపులను, ఒక ఏజెన్సీని సీజ్ చేశారు. ఈ విషయంపై కొత్తగూడెం జిల్లా డ్రగ్ ఇనస్పెక్టర్ ను వివరణ కోరగా తనిఖీలు రెగ్యులర్‌గా కొనసాగిస్తామన్నారు. మండలంలో ఎక్కడా ఏ విధమైన అవకతవకలు లేవా...? అన్ని మందుల షాపులలో అంతా పర్ఫెక్ట్ గా ఉందా...? అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా సీజ్ చేసిన రెండు షాపులలో సరైన బిల్స్ అధికారులకు చూపలేదని, వాడకూడని మందులను ఎక్కువుగా విక్రయించినట్లు పరిశీలన లో తేలిందని అన్నారు. మిగతా ఏవైనా మందుల దుకాణాలలో

అవకతవకలు ఉంటే తమరి దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సీజ్ చేసిన దుకాణదారులపై తమకు ఎటువంటి కక్ష్యపూరిత చర్యలు లేవన్నారు. ఈ విషయం ఇలా ఉంటే స్థానికంగా ఉన్న మరికొంతమంది గ్రామస్థులు ఈ దాడుల వెనుక ఎవరైనా ప్రోత్సాహం ఉందని పెదవి విరుస్తున్నారు. ప్రతి మందులషాపులో అంతా నిబంధనలు, నియమాల ప్రకారం జరుగుతుందా...? అంటే ఏ ఒక్కరూ సరైన సమాధానం చెప్పలేరని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. కేవలం అన్ని మందుల షాపులకంటే ప్రస్తుతం సీజ్ చేయబడ్డ రెండు షాపులు నిత్యం రద్దీగా ఉంటాయని, తద్వారా మిగిలిన కొంతమంది మందుల దుకాణదారులు ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే ఈ తనిఖీల వెనుక కొందరి ప్రమేయం ఉండే ఉంటుందని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే మందుల షాపులకు లైసెన్సులు మంజూరు చేసే నాటినుండి తనిఖీల వరకు ప్రతి విషయంలో కొందరి అధికారులకు నజరానాలు ముట్టజెప్పనిదే ఎటువంటి ఫైల్ కూడా ముందుకు కదలదని గతంలో కొందరు మందుల షాపుల యజమానులు బాహాటంగా వివరించారు. అదీ కాక ప్రతి షాపులో ఫార్మసిస్ట్ మాత్రమే మందులను విక్రయించాల్సి ఉంది, సంబందిత వ్యక్తి పేరుతోనే షాపు లైసెన్సు కూడా ఉండాలి. ప్రతి ప్రిసికప్షన్ కూడా సంబందిత నిర్ధారిత వైద్యులు సూచించనదై ఉండాలి. రోగులను ప్రాథమికంగా పరిశీలించే గ్రామీణ స్థాయి ఆర్‌యంపీ లకు లేదా పియంపీలకు ప్రిసికప్షన్ రాసే అర్హత ఉంటుందా...? అంటే అవి ఏమేరకు ,ఏ స్థాయి రోగులకు ఉండాలి...? అనే అంశాలను అన్నింటిని జిల్లా స్థాయి అధికారులు పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదంటారా...? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి విషయానికి గ్రామీణ స్థాయి రోగులు యంబిబియస్ లేదా యండి వంటి వారిని నిబంధనల ప్రకారం సంప్రదించాల్సి వస్తే గ్రామాలలో ఏ ఒక్కరూ కూడా ఆరోగ్యంగా ఉండలేరనేది జగమెరిగిన సత్యం కాదా...? యూనిఫాం లేకుండా, ఫార్మాసిస్ట్ కాకుండా కూరగాయల బేరం లాగా మందులను విక్రయిస్తుంటే జిల్లా అధికారులు ఇన్నాళ్ళుగా ఎందుకు చూసీ చూడనట్లుగా వ్యవహరించారు...? తనిఖీలలో బాగంగా కొన్ని షాపులలోనే చర్యలు తీసుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అని స్థానికులు చర్చించుకుంటున్నారు. నిజమేమిటో పాఠకులు గ్రహించలేరని అనుకుంటే పొరపాటు కదా మరి.

# సంవత్సరాలు గడిచినా బదిలీలు ఎరుగరు

*దమ్మపేట రూరల్ ,మే 20 ప్రభాతవార్త :*

దమ్మపేట మండలంలో కొన్ని కీలకశాఖలలో పనిచేసే ఉద్యోగులు బదిలీ అంటే నీరుగారుతున్నారు. ఎన్ని సంవత్సరాలైనా ఉన్నత స్థాయి అధికారులకు నజరానాలు ముట్టజెప్పో లేక ఇతరత్రా రాజకీయ మార్గాలననుసరించో ఇక్కడి నుండి మాత్రం అసలు కదలరు. వీరు బదిలీలు కాకపోతే సమాజానికి వచ్చిన అతిపెద్ద నష్టం ఏమిటో అనుకుంటున్నారు కదా. అవును ఆ విషయానికే వస్తున్నా. ఏజెన్సీ అలవెన్సులు దాదాపుగా ప్రతి నెల 5నుండి 6 వేల వరకు జీతంతో పాటు అధనంగా వస్తుంటాయి. ఎక్కువ కాలం పాటు ఈ మండల పరిసరాలలో ఉద్యోగం చేస్తున్నప్పుడు స్థానికులతో పరిచయాలు పెరుగుతాయి. తద్వారా రాజకీయ రంగం పై కూడా తిష్టవేసిన అధికారులు కొందరు తమ ప్రభావాన్ని , ప్రాబల్యాన్ని ప్రదర్శిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులతో మమేకమై ఇక్కడ జరుగుతున్నా, జరగవలసిన విది విధానాలను జిల్లాకు చేరవేయడంలో కీలక భూమిక పోషిస్తున్నారని ఆరోపణులు వస్తున్నాయి. మొన్నటికి మొన్న కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం అనేది ప్రభుత్వ అదికారిక కార్యక్రమం . దీనికి కొందరు సంబందం లేని వ్యక్తులు కూడా వేదికపైకి ఆహ్వానితులుగా రావడం కొందరి రాజకీయ ప్రముఖులను ఆలోచింప జేసింది. ఇది ఇలా ఉంటే విద్యాశాఖ లోను, వైద్యశాఖ లోను, డిఆర్‌డిఏ శాఖలో ఇలా కొన్ని శాఖలలో ఉన్న అదికారులు ఈ మండలానికి చేరుకొని పదుల సంక్యల్లో సర్వీసును చేస్తున్నారు. మిగతా శాఖలలో ఉన్న చిరు ఉద్యోగులను సైతం చిన్నపాటి ఉద్యోగ నిబంధనలలో తేడా వస్తేనే బదిలీలు చేస్తారుగా.. మరి మండల స్థాయిలో ఉన్న అధికారులను ఎందుకు బదిలీలు చేయడంలేదనే విషయాన్ని ప్రజలే గ్రహించాలి. మరికొంతమంది సామాజిక వర్గాల వారీగా, రాజకీయ వర్గాల వారీగా ఉంటూ గ్రామాలలో ఉద్యోగ శాఖలలో కూడా విద్వేషాలు సృష్టించడానికి పరోక్షంగా కారకులవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలక్టర్ పరిశీలన చేసి ఏఏ శాఖలలో ఉద్యోగులు ఈ మండలంలో ఎక్కువకాలంగా తమవిధులను నిర్వహిస్తున్నారో రికార్డుల ద్వారా పరిశీలన జరిపి తక్షణమే బదిలీలు చేయాలని స్థానికులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## పట్వారిగూడెంలో జన ఆరోగ్య సమితి ఏర్పాటు

*దమ్మపేట, మే 20 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జన ఆరోగ్య సమితిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరారవు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి పరిధిలో జన ఆరోగ్య సమితి లక్ష్యాలు, చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జన ఆరోగ్య సమితి చైర్మన్ ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివాకర్, అచ్యుతరావు, నాగయ్య,



వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సాగుకు సమాయత్తం కండి

*కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:*

రైతులు ఖరీఫ్ సాగుకు ఇప్పటి నుండే సమాయత్తం కావాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి కోరారు. కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో రైతులకు శనివారం వేసవి లోతు దుక్కులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. స్వయంగా ఆమె ట్రాక్టర్‌తో వేసవి

లోతు దుక్కలు చేసి ప్రయోజనాలు, అనుసరించాల్సిన మెళకువలను వివరించారు. అదే విధంగా సేంద్రియ ఎరువుల వినియోగం, విత్తనాల కొనుగోలులో మెళకువలు, భూసార పరీక్షల వలన కలిగే ప్రయోజనాలపై, రైతు బంధు, రైతు భీమా, పిఎం కిసాన్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె రైతులను ఉద్ధేశించి మాట్లాడుతూ రైతులు పొలాల్లో వేసవి దుక్కులు చేసుకోవాలని, భూసార పరీక్షలు కూడా చేయించడం ఎంతో అవసరం అన్నారు. పంట కోతల అనంతరం రైతులు తమ పొలాల్లో వేసవి లోతు దుక్కులు చేసుకోవాలని, వీటి వలన భూమిలోని గట్టి పొరను చేదించడంతో పాటుగా, తుంగ, గరిక వంటివ మొండి జాతి కలుపుమొక్కలు, భూమి లోపల కోశస్థ దశలో ఉన్న పురుగులు పైకి భూమి వచ్చి ఎండ వేడిమికి చనిపోతాయి. రైతులు ప్రధాన పంట కోసిన తర్వాత పొలంలో ట్రాక్టర్ రోటోవేటరుతో భూమిలో మిగిలిపోయిన పంట అవశేషాలను కాల్చకుండ ట్రాక్టర్‌తో దున్నాలని అన్నారు. భూసార పరీక్షలు జరుపుకోవడానికి ఇది సరైన సమయం, పంట కోతల అనంతరం రైతులు తమ పొలంలోని మట్టిని ప్రతి 2 లేక 3 సంవత్సరాలకోకసారి పరీక్ష చేయడం వలన పోషకాల యొక్క హెచ్చు తగ్గుల మోతాదు తెలుస్తుంది. కావున భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను సేకరించి ఆ మట్టి నమూనాలను సమీపంలోని వ్యవసాయ శాఖ భూసార పరీక్ష కేంద్రానికి రైతు యొక్క పేరు, సర్వే నెంబరు, గతంలో వేసిన పంట, వేయబోయే పంట సమాచారం పంపాలి.




## పిహెచ్‌సిలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఎంఎల్‌ఏ



*దమ్మపేట రూరల్ ,మే 20 ప్రభాతవార్త :*

మండల పరిదిలోని పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం స్థానిక అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన వైధ్యశాలలోని ప్రతి గదిని పూర్తిగా కలియతిరిగారు. వైద్యశాలలో మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా..? లేక ఏమైనా అవసరం ఉన్నాయా..? రోగులకు వైద్యులు, ఏయన్‌యం లు నిత్యం అందుబాటులో ఉంటున్నారా..? రోజూ ఓపి ఎంతచూస్తున్నారు...? గర్భిణీలకు ,బాలింతలకు తగిన మందులను ,పరిక్షలను ఎప్పటికప్పుడు సక్రమంగా చేస్తున్నారా...? వంటి విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రతతి వైధ్యశాలలో నిత్యం జరిగే కార్యక్రమాలను పరిశీలిస్తుంటారని, రోగులకు ఏదేని సమయంలో అందుబాటులో లేక ఇక్కడి వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోబడతాయని సూచించారు. ప్రతి నెలా మందుల పంపిణీ, మిగిలిన స్టాకు వివరాలు పరిశీలించారు. వైద్యశాలలో తప్పని సరిగా మినిట్స్ బుక్ మేయింటినెన్స్ చేయాలని, వైద్యశాలకు చెందిన సమాచార హక్కు చట్టం గురించిన అధికారుల సూచికబోర్డు లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఇక్కడ పనిచేసే వైద్యుల వివరాలు ,వారి ఫోన్ నంబర్లను తెలుపుతూ బోర్డులలో సూచించాలని, ఆరోగ్య కేంద్రాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, పట్వారిగూడెం ఉపసర్పంచ్ రెడ్డిమళ్ళ నాగయ్య తదితరులు ఉన్నారు.

## .ఆగని నిరసనలు



*దమ్మపేట రూరల్ ,మే 20 ప్రభాతవార్త :*

ఇప్పటికే 34 వరోజుకు చేరిన గ్రామదీపికల నిరవదిక సమ్మె కొనసాగుతుంది. నేటికి 35 వరోజుకు చేరుకుంటుంది. న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం తీర్చాలని, వెట్టి చాకిరినుండి ఉపశమనం కలిగించాలని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామదీపికలు (విఓఏ)లు నిరసన చేపట్టారు. విడతల వారీగా వివిద పద్దతుల్లో నిరసన చేస్తున్నారు. నెలకు కనీస వేతనం ఇవ్వాలని, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, నేరుగా తమ ఖాతాల్లోకి నెల జీతం జమకావాలని తదితర డిమాండ్లతో నిరసన చేపట్టారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని గ్రామదీపికలు కోరుతున్నారు.

## మరమ్మత్తులకు గురైన కామేపల్లి 108 వాహనం

*కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:*

ఏజెన్సీ మండలాలైన కామేపల్లి, కారేపల్లి ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించే 108 వాహనం మరమ్మత్తులకు గురైంది. సుమారు మూడు నెలలు పాటు మరమ్మత్తుల కారణంగా ఆ వాహనం షెడ్‌లోనే ఉండిపోయింది. దీంతో అత్యవసర వైద్య సేవలు నిలిచిపోవడంతో 2మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని 108 వాహనంకు మరమ్మత్తులను యుద్ద ప్రాతిపధికన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చి అత్యవసర వైద్య సేవలు అందించి తమను ఆదుకోవాలని శనివారం వారు డిమాండ్ చేశారు. రెండు మండలాలకు కామేపల్లి కేంద్రంగా కొత్త వాహనాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని ప్రజలు, రోగులు హెచ్చరించారు. కాగా ఈ విషయమై ప్రజాప్రతినిధులు, రాజకీయ పక్షాలు, అధికారులు పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.




# పేద కుటుంబాలకు చేయూత

**-ఆదివాసీ సంక్షేమమే బిజెపి లక్ష్యం**
**-మోహన్‌నాయక్**

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 20*

అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతోపాటు నిరుపేద కుటుంబాలకు చేయూత నందించే క్రమంలో తన వంతు సహకారాన్ని అందజేస్తున్నట్లు ఖమ్మం జిల్లా బిజెవైఎం కార్యదర్శి, వైరా నియోజకవర్గ బిజెపి నాయకులు కాట్రావత్ మోహన్‌నాయక్ అన్నారు. సింగరేణి మండలంలో శనివారం గాందీనగరం, కొమ్ముగూడెం, అనంతారం, గ్రామాలలో విసృతంగా పర్యటించారు. మండల పరిధిలోని గాందీనగర్‌కు చెందిన వీరబోయిన సారయ్య, జ్యోతి దంపతుల కుమార్తె భవాని, కొమ్ముగూడెంకు చెందిన ఈసం బాబు రాంబాయి దంపతుల కుమార్తె పద్మజ, అనంతారంకు చెందిన జారె సావిత్రీ, రామస్వామి కుమార్తె రమ్యకృష్ణల వివాహానికి పుస్తె మెట్టెలు వితరణగా అందజేసారు. బిజెపి నేతల రాకతో ఆయా



గ్రామాలలో ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ నేడు సమాజంలో సామాన్య కుటుంబాలు వివాహం చేయాలన్నా ఆర్దికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని అన్నారు. ఆయా కుటుంబాలకు చేయూత నందించే క్రమంలో తన వంతుగా పుట్టింటి కానుకగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు పార్టీలకు అతీతంగా పేద కుటుంబాలకు తన సహకారం ఎల్లపుడూ ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. పథకాలకు



సంబందించి సరైన అవగాహన లేకపోవడంతో పలువురికి సంక్షేమ ఫలాలు దక్కటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర పథకాలకు సంబందించి బిజెపి ఆధ్వర్యంలో విసృతంగా ప్రచారం నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి దరిచేరేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులుఈ దనసరి శ్రీను, కార్యదర్శి మేకల మల్లేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, బిజెవైఎం మండల అధ్యక్షులు తురక అనిల్, ఈసాల రాంబాబు, వట్టం నాగేశ్వరరావు, స్వర్ణపాక జ్యోతి, వినోద్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



*కురవి, మే20, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ జన్మదినం సందర్భంగా శనివారం భద్రకాళిసమేత వీరభద్రస్వామిని ఆయన సతీమని సీతామహాలక్ష్మితో కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశంపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, విజయ్‌పుణ్యమూర్తి, శివుడు, ఆలయ సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నా రు. అనంతరం మండలంలోని గుండ్రాతిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, సర్పంచన జంగిలి హరిప్రసాద్, నాయకులు అనిల్‌రెడ్డి, సోమనర్సిం హారెడ్డి, మల్లేష్, నాగేష్, ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

## గౌడసంఘం అధ్యక్షునికి సన్మానం

*మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త*

ఇటీవల తెలంగాణ గౌడసంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన జెర్రిపోతుల వెంకన్నగౌడ్‌ని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఘనంగా సన్మానించారు. ఆహర్నిశలు కష్టపడి పనిచేసే తత్వం ఉన్న వెంకన్నకు సంఘం జిల్లా అధ్యక్ష పదవి దక్కడం సంతోషకరం అన్నారు. సంఘం అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు సమ్మెట వెంకన్నగౌడ్, గొర్రె వెంకన్న, నలమాస రవి, అయిలి సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

*గార్ల, మే20 ప్రభాతవార్త:*

కాంటాలుపెట్టి ధాన్యం కొనుగోలు, ధాన్యం బస్తాల తరలింపులో సంబందత అధికారులు నిర్లక్ష్యం వీడి వేగవంతం చేయాలని అఖిలపక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, మాళోత్ వెంకట్‌లాల్, గుగులోత్ సక్రు, వై.కృష్ణారెడ్డి అన్నారు. శనివారం అఖిలపక్షం ఆద్వర్యంలో స్థానికమార్కెట్ యార్డును సందర్శించి ధాన్యం కొనుగోలుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల గాలిదుమారం, వర్షాలతో కష్టపడి పండించిన పంటకాస్తా దెబ్బతిన్నాయని, దీనికి తోడు కొనుగోలు కోసం రోజులతరబడి ధాన్యం ఆరబోసి ఎదురుచూస్తున్నా కొనుగోలు చేయడంలో నత్తనడక సాగిస్తున్నారని ఆరోపించారు. వాతావరణంలో వస్తున్న మార్పులతో ఆరబోసిన ధాన్యం కాస్తా తడిసిపోయి రైతుకు మరింత నష్టం వాటిల్లే పరిస్థితులు దాపురిస్తాని సూచించారు. ఇప్పటికైనా సంబందింత అధికారులు యాసంగి వరిధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు మాగంలోకేష్, అజ్మీరవెంకన్న, భీముడు, రవి, తదితరులున్నారు.

## మనసున్న మహరాజు సిఎం కేసీఆర్



*మరిపెడ, మే20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహరాజు అని విఆర్‌ఏ సంఘం మండల అధ్యక్షుడు తూళ్ల హుస్సెన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయ ఆవరణలో గ్రామ రెవెన్యూ సహాయకులను క్రమబద్దీకరణ చేయాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మరిపెడ మండల విఆర్‌ఏల సంఘం నాయకులు సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ప్రాధాన్యత క్రమంలో అమలుచేస్తున్నారన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారమ న్నారు. ఇనాళ్ల తమ బాధను గుర్తించి రెగ్యులరైజ్ చేయడం సంతోషంగా ఉందని విఆర్‌ఏల సంఘం తరుపున తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌ఏలు జాని, బాబుమియా, సుధాకర్, సువర్ణ, దిలీప్, వినయ్, రమేష్ పాల్గొన్నారు.

## బాలునాయక్‌కు సేవారత్న జాతీయ అవార్డు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే20, ప్రభాతవార్త*



ప్రముఖ సామాజిక వేత్త, గ్లోబల్ పీస్‌ఫౌండేషన్, బాలునాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య బాలునాయక్‌ను సేవారత్న జాతీయ అవార్డు వరించింది. గత 22సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు చేస్తున్న తరుణంలో త్రౌన్ ఆఫ్ గ్రేస్ ఇంటర్‌నెషనల్ సంస్థ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బిషప్ చింత డేవిడ్‌జాన్, డాక్టర్ బిషప్ సింగం విల్సన్, ఇనోక్ ప్రభాకర్, జాన్ నెల్సన్‌ల చేతుల మీదుగా బాలునాయక్ సేవారత్న జాతీయ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా అతని స్నేహితులు కిషన్‌లాల్‌రాజ్‌పుత్, గుగులోతు వేణుగోపాల్‌నాయక్, భూక్య సురేందర్‌నాయక్, రుపిరెడ్డి నవీన్‌రెడ్డి, వీరన్న, భాస్కర్‌నాయక్, భసిరుద్దిన్, కుటుంబ సభ్యులు, శ్రేయొభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. బాలునాయక్ మాట్లాడుతూ.. ఈ అవార్డుతో తనపై ప్రజాసేవ చేసే బాద్యత మరింత పెరిగిందని, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుందన్నారు.


## రైళ్లను పునరుద్దరించాలని స్టేషన్ మాస్టర్‌కు వినతి



*కారేపల్లి, ప్రభాతవార్త, మే 20*

డోర్నకల్ -కొత్తగూడెం రైల్వే లైన్ పరిధిలోగల చీమలపాడు రైల్వే స్టేషన్‌లో ప్యాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని కోరుతూ ఎంపిపి మాలోతు శకుంతల, సర్పంచ్ మాలోతు కిషోర్‌లతో పాటు ప్రజాప్రతినిధులు స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న 30 గ్రామాల ప్రజలకు ప్రయాణించటానికి రైళ్లే ఆధారమని తెలిపారు. ప్రతినిత్యం ఉద్యోగులు, విద్యార్థులు చీమలపాడు రైల్వే స్టేషన్ ద్వారా కొత్తగూడెం, కారేపల్లి వెళ్లి పాఠశాలలకు వెళతారన్నారు. గత కొన్ని నెలలుగా పలు రైళ్లను రద్దు చేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందుల పాలౌతున్నారని చెప్పారు. ప్రజా సమస్యలను అర్థం చేసుకుని రైల్వే శాఖ గతంలో మాదిరిగా రైళ్లను పునరుద్దరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాటిమీదగుంపు సర్పంచ్ శంకర్‌తో పాటు స్తానిక యువకులు, తదితరులు పాల్గొన్నారు

## ధ్వజస్థంభ ప్రతిష్టా మహోత్సవాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, మే 20*

సింగరేణి మండలం సీతారాంపురంలో నూతన శిలాధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. పూజారులు ప్రత్యేక పూజలతో యాగశాలను ప్రారంభించి ప్రతిష్టా ఉత్సవాలకు సంబందించి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనం, దీక్షాదారణం, రక్షాబంధనం, నిర్వహించారు. వాస్తు హోమం, అగ్ని ప్రతిష్ట చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం వాస్తవ్యులు అలంకార కళావిశారద ఉత్తమ అర్చక అవార్డు గ్రహీత కొడమంచిలి రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో వీణకుమార్ శర్మ, వేదపండితుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటి, ప్రతిష్ట మహోత్సవ కమిటి ఆధ్వర్యంలో 3 రొజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఆదివారం మండపారాదనలు, దేవతా హోమాలు, ద్వజస్థంభం, యంత్రాలపై ప్రత్యేక పూజలతో పాటు 22న 8. 52 గంటలకు నూతన ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవం జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు.

## జాబ్‌మేళకు ధరఖాస్తుల ఆహ్వానం

*మహబూబాబాద్, మే20, ప్రభాతవార్త*

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ పథకం కింద జాబ్‌మేళా నిర్వహిస్తున్నందున ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువత నుండి కిసాన్ పరివార్ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగాలకై మహబూబాబాద్‌తోపాటు ఇతర జిల్లాలో పనిచేయుటకు ఈ నెల 30న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే దృవపత్రాల పరిశీలన, రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, ముఖాముఖి ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయబడునని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 246ఖాలీలకు గాను 18విభాగాల్లో ప్రతి విభాగానికి అర్హతలను బట్టి ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

# సత్తుపల్లిలో రూ.19,67లక్షల విలువ గల చెక్కుల పంపిణీ

*-8 ఏండ్లలో 2,317 మంది లబ్ధిదారులకు పథకం వర్తింపు -కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో కలెక్టర్ గౌతమ్*





సత్తుపల్లి, ప్రభాతవార్త : పేదింటి మహిళల పెళ్ళి తల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్కొక్కరికి రూ.1,00,116ల చొప్పున ప్రభుత్వం అందిస్తుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అన్నారు. ఈ పథకం కింద సత్తుపల్లి మండలంలో 8 ఏండ్ల కాలంలో షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.2,317 మంది లబ్ధిదారులకు రూ.19,67లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ గౌతమ్ చెప్పారు. సత్తుపల్లి మాధురి ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి కలెక్టర్ వీ.పీ.గౌతమ్ 96 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ పథకం కింద చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఈ పథకం కింద లబ్ధిదారులకు 30 నుండి 40 రోజులోపే చెక్కులు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. నిధులు కొరత లేకుండా చెక్కులు లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.

**-పంట నష్టం రైతులకు రైతులకు త్వరలో నష్టపరిహారం**

అకాల వర్షం, ఈదురుగాలుల కారణంగా పంట నష్టపోయిన మామిడి రైతులకు ఆదుకునేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని త్వరలో పరిహారం రైతులకు అందుతుందని ఆయన అన్నారు. మొత్తం 300ల ఎకరాల్లో మామిడికి నష్టం జరిగిందని, చాలా ప్రాంతాలో వరి, మొక్కజొన్న రైతులు కూడా వర్షాలతో పంట నష్టపోయారని, వీరందరికి కూడాను నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందని కలెక్టర్ గౌతమ్ అన్నారు. వానాకాలంలో పంటలు తొందరు వేసుకునే విధంగా రైతులకు ఇప్పటి నుండే రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, సన్నాహాలు చేస్తున్నారని ముందుగానే ఈ పంటలు వేయడం వలన అకాల వర్షాలు, గాలి దుమ్ముల భారీన పడకుండా రైతులు పంటలను జాగ్రత్త చేసుకునే అవకాశం ఉందని దానికి వ్యవసాయ శాఖ అధికారులు కూడా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ ఏడాది రైతులు పండించిన ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత కారణంగా కొంత ఆలస్యం జరిగిందని, 10 వేల రైతుల నుండి 92,006 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ధాన్యాన్ని జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులు 59 జీవో ప్రకారంగా వారి స్థలాలను, ఇండ్లను క్రమబద్ధీకరించుకోవచ్చునని, దానికి ప్రభుత్వం కనీస ధర ఏర్పాటు చేసిందని ఆ ధర ప్రకారం డిమాండ్ జమ కాగానే పట్టాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ 59 జీవో ప్రకారం పట్టణంలో 159 మంది రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, ప్రభుత్వం కల్పించిన ఈ జీవోను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కలెక్టర్ కోరుతున్నారు.

**-1000కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి**

సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో రూ.1000కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. చెక్కుల పంపిణీ అనంతరం కలెక్టర్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ .. నియోజకవర్గంలో బీటీరోడ్లు, అంతర్గత మరమ్మత్తులు, కమ్యూనిటీ హాల్స్ వంటి తదితర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే సండ్ర వివరించారు. గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మార్కెట్ ధర మక్కాలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా పరిపాలన అందిస్తూ పరిపాలన అందిస్తూ దేశానికి తెలంగాణ రాష్ట్రం ఖ్యాతిగాంచిందని, రైతులకు కావాల్సి నటువంటి అన్ని సౌకర్యాలను ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంటు, మిషన్ కాకతీయ, సబ్సిడీ తదితర ఎన్నో సౌకర్యాలు రైతులకు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా రైతులతో అన్నారు. వర్షాకాలం వ్యవసాయం ప్రారంభం అవుతున్న దృష్ట్యా మండలంకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి సబ్సీడీపై పత్తిరొట్ట విత్తనాలు అయిన 1250 క్వింటాల జీలుగులు, 15 క్వింటాల జనుములు, 60 క్వింటాల పిల్లిపిసర విత్తనాలను సబ్సీడీపై జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యల చేతులమీదుగా రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో సీ.హెచ్.సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ పూనంపూడి మహేష్, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ కమీషనర్ కే.సుజాత, వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి, సీ.ఐ టీ.కరుణాకర్, తహిసిల్దార్ టి.శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏడీ నర్సింహారావు, ఏవో శ్రీనివాసరావు, ఎంపీడీవో సుభాషిణి, మున్సిపల్ కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, జాన్‌మౌలాలి, వీరపునేని రాధికాబాబి, షేక్ ఛాంద్‌పాషా, అనిల్, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకంరాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## కేశవాపురంలో పైళ్ళ గోపి సంస్మరణ సభ




తల్లాడ, మే 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో శనివారం పైళ్ళ గోపి సంస్మరణ సభ మన్నేపల్లి రామారావు అధ్యక్షతన జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోతినేని సుదర్శన్ పాల్గొని గోపి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపి ఆశయాలను సాధించటం కోసం గ్రామ యువకులందరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, చల్లా నాగేశ్వరరావు, పాటిబండ్ల సత్యనారాయణ, మన్నేపల్లి అర్జునరావు, నారికొండ శ్రీనివాసరావు, మన్నేపల్లి నాగయ్య, మన్నేపల్లి శ్రీనివాసరావు, సాలెక సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ ఆసుపత్రిలో అందించే అన్ని రకాల పరీక్షలను సద్వినియోగం చేసుకోండి



తల్లాడ, మే 20, ప్రభాతవార్త : తల్లాడ ఆసుపత్రిలో అందించే అన్ని రకాల పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎంపిపి కార్యాలయంలో మండల ప్రభుత్వ ఆరోగ్య ఆసుపత్రి డాక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపిపి మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు చేసి సిబిపి, థైరాయిడ్, కొలెస్ట్రాల్, కిడ్నీ, లివర్, రక్త కణాల పరీక్షలు, టైఫాయిడ్, డెంగ్యూ తదితర పరీక్షలు సోమవారం నుండి శనివారం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకుని రావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ రత్నమనోహర్, ఎంపిడి బి. రవీంద్రారెడ్డి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, డాక్టర్ నీలిమ, అంబేద్కర్ నగర్ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్‌బాబు, కలకొడిమ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం




తల్లాడ, మే 20, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండల పరిధిలోని మల్సూర్ తండా, రంగం బంజర్ గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి కాంగ్రెస్ జెండాలను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన ఛార్జిషీట్లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాపా సుధాకర్, బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కొండూరు కిరణ్, దగ్గుల రఘుపతిరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, హుస్సేన్ నాయక్, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, తాళ్ళ వెంకటేశ్వర్లు, బలవంతపు రవీంద్ర, భూక్యా అంజయ్య, ముప్పా రోశయ్య, వెంకటేశ్వర్లు, ఎర్రి కృష్ణారావు, చలపతిరెడ్డి, భూష ణం,జమాల్, కోసూరివెంకటేశ్వర్లు,కృష్ణారెడ్డి, చుక్కా పాల్గొన్నారు.

# కలెక్టర్ సుడిగాలి పర్యటన

## సీతారామపనులు జాప్యంపై అధికారులపై కలెక్టర్ ఆగ్రహం







సత్తుపల్లి, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సత్తుపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పనుల పురోగతిపై పరిశీలించడానికి వచ్చి సుడిగాలి శనివారం సుడిగాలి పర్యటన చేశారు. సత్తుపల్లి పట్టణంలో 46 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయ సమీపంలో నిర్మాణాలు చేపట్టిన వెజ్, నాన్ మార్కెట్ పనుల తీరును కలెక్టర్ పరిశీలించి త్వరగా నిర్మాణాలు పూర్తి చేసి వ్యాపారాలకు అందజేయాలని మున్సిపల్ కమీషనర్ సుజాత, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పట్టణంలో 59 జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాలు ఇండ్లు నిర్మించుకున్నటువంటి లబ్ధిదారులు ధరఖాస్తు చేసుకున్నటువంటి జలగంనగర్, జవహర్‌నగర్ ద్వారకాపూడి కాలనీల్లో పర్యటించి లబ్ధిదారుల ఈ జీవో పట్ల అవగాహన కల్పించి ఈ అవకాశాన్ని ధరఖాస్తు దారులు ప్రభుత్వం కల్పించినటువంటి భూధర డిమాండ్ చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుని వారి హక్కుపత్రాలు పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ వారికి అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని యాసాలకుంట సమీపంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని ప్రభుత్వం సంకల్పించినటువంటి ఈ పథకం పనులను జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంప్ ద్వారా గోదావరి జలాలు లక్ష ఎకరాలకు పైగా సీతారామప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని ప్రభుత్వం సంకల్పించి పనులు నిర్వహిస్తుంది. యాసాల కుంట సమీపంలో టన్నెల్ నిర్మాణాలు పనులు జాప్యం కావడం వల్ల ఆ పనులను పరిస్థితులను పరిశీలించి కలెక్టర్ గతంలో వచ్చి చూసినప్పుడు, మరలా వచ్చి చూసినప్పుడు అలాగే ఉన్నాయని కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా టన్నెల్ పనులు ఎప్పటికి పూర్తి చేస్తారో ఒక ప్రణాళిక బద్ధంగా మీరు టీం వర్క్ చేసి ఈ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత ఈఈ సురేష్‌కుమార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు.ప్రాజెక్టు కింద భూములు నష్టపోయి న వారికి నష్టపరిహారం అందించే చర్యలు వెంటనే చేపట్టాలని, మిషనరీ పనివాళ్ళను పెంచి టన్నెల్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమీపంలో తుమ్మలనగర్ వద్ద నివసిస్తున్న ప్రజల యొక్క సమస్యలను సేకరించి పరిష్కరించాలని ఆర్డీవో సీ.హెచ్.సూర్యనారాయణకు కలెక్టర్ సూచించారు. ఈ వెంట పర్యటనలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కల్లూరి ఆర్డీవో సీ.హెచ్.సూర్యనారాయణ, సీతారామప్రాజెక్టు ఈఈ కే.సురేష్‌కుమార్, డీఏలు చంద్రశేఖర్, మోతిలాల్, ఏఈలు నర్సింహారావు, గఫూర్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎండీవో సుహాసిని, తదితరులు ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణా ఆపేది ఎవ్వరు...?

## ఇసుక అక్రమ నిల్వలను చూపించినా.... పట్టుకునే ప్రయత్నం చేయని అధికారులు





ముదిగొండ, మే 20, ప్రభాతవార్త : మండలంలోని పెద్దమండవ, గందసిరి మున్నేరు నుండి నిత్యం అక్రమంగా ఇసుకను ఖమ్మం తరలిస్తున్నారని, ఇలా తరలించడం వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక రెండు నెలల క్రితం దాక ఇసుక అక్రమ దందా రవానా చేయాలంటే ఇసుకాసురులు తెల్లవారుజాము మాత్రమే ఇసుక ట్రాక్టర్లు ఖమ్మం వెళ్ళేవి... అని కానీ ఇప్పుడు మండలాధికారులే పర్మిషన్ ఇచ్చినట్లుగా కింద స్థాయి సిబ్బంది ముందే రాత్రి, పగలు తేడా లేకుండా పదుల సంఖ్యలో అక్రమంగా ఇసుకను ఖమ్మం తరలిస్తు న్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో ఎలువంటి అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అధికారులకు తెలిసి ఉండదా...? అంటూ అధికారులను మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఒకటి రెండు ట్రాక్టర్లును పట్టుకున్న ఇసుకాసురులు మాత్రం తగ్గేది లేదంటూ నిత్యం పనిగా అక్రమాలకు పాల్పడుతూ... సొమ్ము చేసుకుంటున్నారు. పైగా మమ్మల్ని ఆపేది ఎవరంటే అధికారులపైనే సవాళ్ళు విసరటం ఏమిటని మండల ప్రజలు అంటున్నారు. అసలు ఇసుక అక్రమ రవాణా అని అడ్డుకునేది ఎవ్వరు...? మండల ప్రరజలు అధికారులకు సమాచారం ఇచ్చిన ఇసుక అక్రమ నిల్వ లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. నిజంగా మండలాధికారులకు ఇసుకాసులకు మధ్య ఏమైనా ఒప్పందం ఉందా...? అంటూ మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తపరుస్తు న్నారు. గంధసిరి, పెద్దమండవ గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా చేయడానికి ట్రాక్టర్లలో సిద్ధంగా ఉందని అధికారులకు సమాచారం ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యంగానే ఉందని మండల ప్రజలు అంటున్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న అధికారులు పట్టుకుంటారనే దిగులు కూడా లేకుండా దర్జాగా మెయిన్ రోడ్ ఎక్కి ఖమ్మం చేరుకొని సొమ్ము చేసుకుంటు న్నా రు. ఉన్నతాధికారులు మండల అధికా రులు స్పందించి ప్రభుత్వ సంపదను కాపాడాలని అక్రమార్కులను చట్టపరంగా కఠినంగా శిక్షించా లని ప్రజలు అదికారులను కోరుతున్నారు.

# రైతులు యాంత్రీకరణ వ్యవసాయం చేసుకోవాలి: కందాళ



తిరుమలాయపాలెం, మే 20, ప్రభాతవార్త : రైతు వేదికలో శనివారం తిరుమలాయపాలెం మండల మహిళా సమైక్య ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రం, కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను పాలేరు ఎమ్మెల్యే కందాళ్ళ ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. మండల కేంద్రంలోని చుట్టుపక్క ప్రాంతాల చిన్న, సన్న కారు, కౌలు రైతులు కస్టమ్స్ హైరింగ్ సెంటర్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. ఏపీఎం అలివేలు మంగ మాట్లాడుతూ.... రైతులందరూ ఐకెపి మండల సమైక్య వద్ద ఉన్నటువంటి ట్రాక్టరు, ట్రకు, కల్టివేటరు, రోటవేటర్, సీడ్ డ్రిల్ మిషన్, ప్లవ్వు మొదలగు యంత్ర సామాగ్రి (కిరాయి పర్పస్‌లో ఇవ్వబడును) కలదు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన ఇలాంటి యూనిట్స్‌తో మండల మహిళా సమాఖ్యకు మంచి లాభం చేయకూరుతుందని మహిళలు స్వశక్తితో నిలబడేటందుకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంగీలాల్ నాయక్, డీపీఎం శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో జయరాం నాయక్, ఎమ్మార్వో డి పుల్లయ్య, స్థానిక సర్పంచ్ కొండబాల వెంకన్న, మండల ఎంపీటీసీలు అన్ని గ్రామాల సర్పంచులు రైతులు మండల మహిళా సమాఖ్య ఓబీ మెంబర్స్, సీసీలు, పీవోఏలు తదితరులు పాల్గొన్నారు. ఇట్టి పరికరాలుకావల్సిన రైతులు పూర్తి వివరాల కొరకు సెల్ నెంబర్ 8978604976ను సంప్రదించగలరు.

# నాలుగు వర్గాలే దేశాన్ని పరిపాలించాయి: అల్లిక



తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రజల చేత ఎన్నుకోబడిన 4వర్గాలకు చెందిన అగ్రకులాలకు చెందిన వారే ఈ దేశాన్ని పరిపాలించారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. తి శనివారం జరిగిన బహుజనుల ఆత్మీయ సమ్మేళనంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... 75వ స్వాతంత్ర్య భారతంలో ఇప్పటివరకు అగ్రవర్గాలకు చెందినటువంటి వారే ఈ దేశాన్ని, రాష్ట్రాలను పరిపాలించారని వారి పాలనలో బహుజనులంతా శ్రమదోపిడికి గురయ్యారని బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే వారి జీవితాల్లో మార్పులు వస్తాయని, దీనికోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఎంతో ఉన్నత పదవిలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బహుజన పార్టీలో చేరి బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పాలేరు నియోజకవర్గం నుండి బహుజన్ సమాజ్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, పాలేరు నియోజక వర్గంలో బహుజన సమాజ్ పార్టీ గెలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీసీ వీరస్వామి, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టి గురుమూర్తి, పాలేరు నియోజకవర్గ అధ్యక్ష/లు ఎన్నబోయిన రమేష్ యాదవ్, తరుమలాయపాలెం మండల అధ్యక్షులు బిఖ్యానాయక్, కొమ్ముపూలే, పోలేపొంగు మలుసూరు కొలిచలం శ్రీనివాసరావు, నల్లగట్టు శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 333ను వెంటనే రద్దు చేయాలి

నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 333ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. శనివారం రాజారామ్‌పేట గ్రామంలో ఉపాధి హామీ కూలీల గ్రామ నూతన కమిటి అధ్యక్షురాలుగా కంటు కృష్ణవేణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రంను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి ఆధ ర్వర్యంలో ఉపాధి కూలీలు గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ గ్రామ కమిటి కార్యదర్శి మరికంటి రంగమ్మ, సహాయ కార్యదర్శి ముకరాల నర్సింహరావు, ఉపాధ్యక్షురాలు ముకరాల లక్ష్మీ,



మండల కమిటీ నాయకుడు పోతనబోయిన పెరుమాళ్ళు, సభ్యులు వరలక్ష్మీ, సత్యవతి, వెంకటమ్మ, నాగజ్యోతి, పద్మ, ఉమ, సంధ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.




## క్రీడా పోటీలలో యువత బాగా రాణించాలి



నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త: క్రీడా పోటీలలో యువత బాగా రాణించాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ఇందుకు యువతకు తగిన ప్రోతా స్రహం అందించాలని ఆయన చెప్పారు. శనివారం మంగాపురంతండా గ్రామంలో కందాళ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన పాలేరు డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో కల్సి ఆయన క్రికెట్ ఆట ఆడారు. ఆతర్వాత పైనంపలి ్ల గ్రామంలో శ్రీకంఠమహేశ్వరస్వామి వార్షికోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. అలాగే, పైనంపలి ్ల గ్రామంలో సిద్దెల గురునాథం కుమార్తె వివాహ వేడుకలలో ఆయన పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, వజ్జ శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, ఎండి వాజిద్, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మైనార్టీ కమీషనర్‌ను కల్సిన షరీఫుద్దీన్

నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త: ముస్లీమ్ మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టేట్ మైనార్టీ ఫోర్స్ కమిటీ సభ్యుడు ఎస్‌కే.షరీపుద్దీన్ కోరారు. శనివారం హైదరాబాద్ నగరంలోని బిజెపి కార్యాలయం నందు జరిగిన మైనార్టీ మోర్చా కమిటీ సమావేశంకు జాతీయ మైనార్టీ కమీషనర్ షాజాద్ ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా జాతీయ మైనార్టీ కమీషనర్ షాజాద్‌కు పూల బొకేలను ఆయన అందచేసారు. ముస్లీమ్ మైనార్టీల సమస్యలను కమీషనర్‌కు, రాష్ట్ర బిజెపి మైనార్టీ అధ్యక్షుడు అప్సర్‌పాషలకు ఆయన విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు యాకూబ్‌పాష, నేలకొండపల్లి మండల బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మెహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

నేలకొండపల్లి, మే 20 ప్రభాతవార్త: సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని ఎన్టీఆర్ అభిమానులు శనివారం నేలకొండపల్లిలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు భాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసారు. అనంతరం ప్రజలకు పులిహార, మజ్జిగ పంపిణీ

## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవడం జరుగుతుంది

### -ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నడుపబడుతున్న తెలంగాణ గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో బోధనేతర సిబ్బంది పోస్టుల కొరకు ధరఖాస్తులు చేసుకున్న ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) ఇంచార్జ్ ఆర్‌సీవో (గురుకులం) డేవిడ్‌రాజ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఐటిడిఏ కార్యాలయంలోని గురుకుల సమన్వయాధికారి కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన అభ్యర్థులు బోధనేతర సిబ్బంది పోస్టులు స్వీపింగ్ అండ్ శానిటేషన్ స్టాఫ్ కుకింగ్ అండ్ సర్వీసింగ్ స్టాఫ్ కొరకు ధరఖాస్తులు చేసుకోవడానికి వచ్చిన అభ్యర్థులు యొక్క ధరఖాస్తులను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇస్తూ ధరఖాస్తుదారులు సమర్పించడానికి వచ్చినప్పుడు అన్ని సక్రమంగా పూరించిన ధరఖాస్తులను ప్రతి అంశలు పరిశీలించి తప్పులు లేకుండా చూసి తీసుకోవాలని, ఎవరైనా అభ్యర్థలు ధరఖాస్తులు సరిగా పూరించకుండా తీసుకుని వస్తే వారికి అవగాహన కల్పించి ధరఖాస్తులను పూర్తిస్థాయిలో సక్రమంగా పూరించిన తరువాతనే తీసుకుని వారికి రసీదులు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం పర్యవేక్షకులు కృష్ణార్జునరావు, నరేందర్ ఏఈఎంఆర్ఎస్ మొలకలపల్లి ప్రిన్సిపల్ రాజేష్, సిబ్బంది విజయలక్ష్మి, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### -టీయుడబ్ల్యూజె(టీజెఎఫ్)హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో వినతి

**కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:**
టీయుడబ్ల్యూజె(టీజెఎఫ్)హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్లోజి శ్రీనివాస్, మహ్మద్ షఫీ, టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, అక్రిడేషన్ కమిటీ సభ్యులు, జిల్లా పౌర సంబంధాల అధికారి శీలం శ్రీనివాసరావు సమక్షంలో జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లుకు రెండో విడత అక్రిడేషన్ కార్డులు మంజూరు,



మార్పులు చేర్పులు, ఇళ్ళ స్థలాల పంపిణీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జర్నలిస్టుల సమస్యలను అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ శీలం శ్రీనివాసరావు సమక్షంలో వివరించారు. ఎంతో కాలంగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులకు రెండో విడత అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏరాపటు చేసి సత్వరమే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, అక్రిడేషన్ కార్డులు మార్పులు చేర్పులకు సంబంధిచిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని, అంతేకాకుండా సోమవారం యూనియన్ నాయకులు అక్రిడేషన్ సభ్యులు కూడా జిల్లా కలెక్టర్‌ను కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోవింద్, చంద్ర నరసింహారావు, తోటమల్ల బాలయోగి, కాటా సత్యం, యూనియన్ నాయకులు రవికుమార్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



## నికరలాభ మహోత్సవాలు జరుపుకున్న ఎస్‌బీఐ సారపాక ఐటీసీ శాఖ

**సారపాక, ప్రభాతవార్త :**
ఖాతారుల సేవల విభాగంలో భారతీయ స్టేట్ బ్యాంకు పనితీరు అద్భుతమని, సేవలతో పాటు లాభలబాటలో పయనిస్తూ గత ఆర్థిక సంవత్సరం 2022 -2023కు గాను రూ.50,232 కోట్ల నికరలాభం సాధించిందని భారత స్టేట్ బ్యాంకు సారపాక ఐటీసీ శాఖలో ఛీఫ్ మేనేజర్ జనార్ధనశ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది, ఖాతాదారులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ శనివారం ఘనంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతీయ స్టేట్ బ్యాంకు చైర్మన్ దినేష్ కారా సూచనల మేరకు ప్రపంచ వ్యాప్తంగా అన్ని శాలలో ఈ ఆనందో త్సాహావ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో కిషన్ (యుఫ్‌వో), తంబీకుమార్ (ఎఫ్‌వో),నీలిమ( అకౌంటెంట్ )క్లరి కల్ సిబ్బంది సంతోష్, రాజేష్, రుబీన, ఇంద్రజ, శ్రీకాంత్, రమేష్, క్రాంతి, సత్యవతి పాల్గొన్నారు.

# నష్టపరిహారం అందించాలి



### -సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్వాసిత రైతాంగం రాస్తారోకో

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు వలన నష్టపోతున్న రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని చర్ల, దుమ్ముగూడెం మండలాల సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూనిర్వాసితుల సంఘం అద్యక్షుడు కొమరం దామోదర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్వాసిత రైతాంగంతో కలిసి మండల పరిధిలోని సీతానగరం గ్రామం వద్ద భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు గంట సేపు ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. సీతమ్మసాగర్ కరకట్ట నిర్మాణం కొరకు రెండవ సారి భూసర్వేలో కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని, ఎకరానికి రూ.30లక్షలు నష్టపరిహారం చెల్లించాలని రైతాంగం డిమాండ్ చేసింది. ప్రభుత్వ స్పష్టమైన హామీ ఇచ్చేంతవకు భూ సేకరణ పనులు నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సాగి రామచంద్రరాజు, నీలం వర్మ, సీతాపతిరాజు, సాగి జగన్నాధరాజు, కుప్తి కామరాజు, పూనెం అర్జున్, తెల్లం లక్ష్మీనారాయణ, దేవరపల్లి సర్పంచ్ సమ్మయ్య, తెల్లం హరికృష్ణ, ఆకుల లక్ష్మీపతిరావు, దాసరి సాయన్న, మిడియం వీరయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ పోస్టర్లు విడుదల



**చర్ల, ప్రభాతవార్త :**
చర్ల మండలంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభ పోస్టర్‌లను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా గత నెల ఏప్రిల్ 14వ తేదీన రాజ్యాంగ, రూపశిల్పి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 33 జిల్లాలో, బిజేపీ హటావో దేశ్‌కో బచావో నినాదాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ప్రజాసమస్యలు పరిష్కారానికై ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై పోడు సాగుదారుల పట్టాలపై రాజ్యాంగ లౌకిక వ్యవస్థ పరిరక్షణకై, ప్రజాపోరు యాత్రలు నిర్వహించడం జరిగిందని, యాత్రల ముగింపు సందర్భంగా జూన్ 4న ఛలో కొత్తగూడెం సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను లక్షమందితో సభను నిర్వహిస్తున్నామని , దేశ సమగ్రత సమైఖ్యత, రాజ్యాంగ లౌకిక వ్యవస్థ పరిరక్షణకై సీపీఐ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిందని అన్నారు. అధిక ధరలకు వ్యతిరేకంగా జనం సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్నామని అన్నారు. ఈ డిమాండ్ పరిష్కారం కోసం నిర్వహించే ఈ సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, సీపీఐ మండల కార్యదర్శి నూప సోతయ్య, సహాయ కార్యదర్శి కొంగూరి రాము, సాయి, తేజ, తెల్ల (బుజ్జి), ప్రసాద్, పకల సాంబ పాల్గొన్నారు.

## జూన్ 10 వరకు ఐటీఐలలో ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువు

**సారపాక, ప్రభాతవార్త :**



ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో 2023 -2024 సంవత్సరాల ప్రవేశాల కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకొనుటకు గడువు ఈ నెల 17వ తేదీ నుండి జూన్ 10వ వరకు ఉందని సారపాక పవన్ ఐటీసీ కరస్పాండెంట్ మందడపు పూర్ణ తెలియజేశారు. అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ నందు ధృవీకరణ పత్రాఉల అప్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత అయ్యి 1 జూన్ 2023 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని తెలియజేశారు. పవన్ ఐటీఐ నందు ఎలక్ట్రీషియన్ 180, ఫిట్టర్ 80, మెకానిట్ డీజిల్ 48, సివిల్ 26 సీట్లు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు 9866684961 నెంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

## హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో 14 రకాల రక్తపరీక్షలు

### -దుమ్ముగూడెం పీహెచ్‌సీలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని ఇటీవల రూపుదిద్దుకున్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లలో 14 రకాల రక్త పరీక్షలు 98 రకాల మందులు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో జన ఆరోగ్య సమితి (జేఏఎస్) కమిటీ సమావేశం ఎంపీపీ రేసులక్ష్మీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మండల అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల పాల్గొనగా సమావేశాన్ని ఉద్దేశించి డా.పుల్లారెడ్డి మాట్లాడుతూ .. పీహెచ్‌సీ పరిధిలోని మంగువాయిబాడువా ఆర్లగూడెం, లచ్చిగూడెం, మారాయిగూడెం, సబ్ సెంటర్‌లను హెల్‌వెల్‌నెస్ సెంటర్‌లుగా రూపుదిద్దుకున్నాయని ఈ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రజలకు అందుబాటులో వివిధ రక్తపరీక్షలు, ప్రాథమిక చికిత్సలు నిర్వహిస్తారని ఆయన కమిటీకు తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీ కొర్సా చిలకమ్మ, తహసిల్దార్ జీ.ప్రతాప్, ములకపాడు సర్పంచ్ కల్లూరి దేవీ, పలువురు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.